News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :328 | ఖమ్మం | శనివారం జనవరి 11, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



వివరాలు 2లో..

ఆదివాసీల కోసం

## స్టడీ సర్కిల్

**గోండు భాషలో విద్యనందించే విషయంపై స్టడీ చేయాలె**

### ఐటీడీఏల పరిధిలో అదనంగా ఇందిరమ్మ ఇండ్లు

ఇందిర జలప్రభ ద్వారా ప్రత్యేకంగా బోర్లు వేయిస్తం
రాయి సెంటర్ల నిర్మాణానికి ప్రత్యేకంగా నిధులిస్తం
ఇకపై అధికారికంగా కుమ్రం భీమ్ జయంతి, వర్ధంతి
ఆదివాసీ ప్రజాప్రతినిధుల సమావేశంలో సీఎం రేవంత్

ఆదివాసీల కోసం ప్రత్యేక స్టడీ సర్కిల్ ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆదివాసీ సంఘాలు,ప్రజాప్రతినిధుల తో రేవంత్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు గోండు భాషలో ప్రాథమిక విద్య అందించే




విజన్ 2050

## కలిసి రండి అద్భుతాలు సృష్టిద్దాం

కాలుష్య రహితంగా ఫోర్త్ సిటీ


న్యూయార్క్, లండన్, సియోల్ తో పోటీపడేలా అభివృద్ధి
ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు
హైదరాబాద్ ను సిద్ధం చేస్తున్నం
మూసీ పునరుజ్జీవంతో 55 కి.మీ పొడువునా మంచినీరు
రాష్ట్రంలో డ్రైపోర్ట్స్ ఏర్పాటు చేస్తం
సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్: ఫోర్త్ సిటీని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. కాలుష్య రహితంగా ఉంటుందని అన్నారు. 2050 వరకు హైదరాబాద్ సిటీ అవసరాలకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. పారిశ్రామిక వేత్తలు కలిసి వస్తే అద్భుతాలు సృష్టిద్దామని పిలుపునిచ్చారు. హైటెక్ సిటీలోని సీఐఐ గ్రీన్ బిజినెస్ సెంటర్‌లో సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించి మాట్లాడారు. హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీని నిర్మించాలని నిర్ణయించుకున్నామన్నారు.

వివరాలు 2లో..

## టికెట్ల ధరల పెంపును పునస్సమీక్షించండి



- ప్రజారోగ్యం, భద్రత ఏర్పాట్లు చేసేదాకా అదనపు షోలకు అనుమతించొద్దు
- ' గేమ్ ఛేంజర్'పై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

వివరాలు 2లో..

## క్షమాపణలు చెప్పడంలో తప్పులేదు!

### తొక్కిసలాట ఘటనపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు



- క్షమాపణలు చెప్పినంత మాత్రాన చనిపోయిన వారు తిరిగి రారని వ్యాఖ్య
- ఎవరో ఏదో మాట్లాడారని స్పందించాల్సిన అవసరం లేదన్న బీఆర్ నాయుడు
- విచారణను త్వరగా పూర్తి చేయాలని సీఎంను కోరుతామన్న టీటీడీ చైర్మన్

వివరాలు 2లో..

### చంద్రబాబుకు వ్యతిరేకంగా మాట్లాడాలని..

## క్షతగాత్రులకు డబ్బు కవర్లు ఇచ్చారు



- జగన్ రాకకు కొన్ని నిమిషాల ముందు దుష్టచతుష్టయంలోని ఓ వ్యక్తి పంచాడు
- ఏం జీవితాలు మీవి.. సిగ్గనిపించడం లేదా?
- భక్తులు బాధలో ఉంటే, శవాలపై పేలాలు ఏరుకుంటారా?
- జగన్‌పై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మండిపాటు

వివరాలు 2లో..

తిరుపతి తొక్కిసలాట ఘటనలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి వైకాపా నాయకుడొకరు తెల్ల కవర్లలో డబ్బు పంచి, రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబుకు వ్యతిరేకంగా మాట్లాడాలని చెప్పారని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మండిపడ్డారు.

## త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా నైపుణ్యగణనకు శ్రీకారం

జీవితకాలం ఉపయోగపడేలా స్కిల్ సెన్సస్ డాటా ఉండాలని మంత్రి సూచన
మంగళగిరి అనుభవాలతో మరింత అర్థవంతంగా సేకరణ
స్కిల్ డెవలప్‌మెంట్‌పై అధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష


రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే స్కిల్ సెన్సస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. దేశంలోనే తొలిసారిగా చేపట్టనున్న స్కిల్ సెన్సస్ విధివిధానాలపై స్కిల్ డెవలప్ మెంట్ శాఖ అధికారులతో మంత్రి లోకేశ్ ఉండవల్లి నివాసంలో సమీక్షించారు. మంగళగిరిలో చేపట్టిన నైపుణ్యగణన అనుభవాలను పరిగణనలోకి తీసుకొని మరింత

వివరాలు 2లో..



## విద్యుత్ భారం నుంచి విముక్తి

- రూ. 14,683 కోట్లు భరించనున్న ప్రభుత్వం
- ప్రజలపై భారం పడకుండా నిర్ణయం
- ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సౌర విద్యుత్ ప్రాజెక్టులు
- విద్యుత్ టారిఫ్‌పై రాష్ట్ర ప్రభుత్వ ప్రకటన




రాష్ట్ర ప్రజలపై అదనంగా విద్యుత్ ఛార్జీల భారం మోపకుండా డిస్కంల రెవెన్యూ లోటు రూ. 14,683 కోట్లను భరించేందుకు ప్రభుత్వం సంసిద్ధత తెలిపింది. గృహ, వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా, వ్యవసాయానికి పగటిపూట 9 గంటలపాటు నాణ్యమైన విద్యుత్తును

వివరాలు 2లో..

## ఎమ్మెల్సీ ఎన్నికలకు అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ




- తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికలకు అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ
- రెండు ఉపాధ్యాయ, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థుల ప్రకటన
- ఉపాధ్యాయ స్థానాలకు సర్వోత్తమ్ రెడ్డి, మల్కా కొమురయ్య పేర్ల ప్రకటన
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి పేరు ప్రకటన

వివరాలు 2లో..

## అదనపు ఛార్జీలు వసూలు చేస్తే బస్సులు సీజ్

ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. సంక్రాంతి పండగ పూట ప్రయాణికులను అదనపు చార్జీల పేరుతో దోపిడికి గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుతం ఉన్న చార్జీలనే వసూలు చేయాలని అదనంగా వసూలు చేస్తే ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు సీజ్ చేస్తామని తెలిపారు.

వివరాలు 2లో..



## తెలంగాణలో కానిస్టేబుళ్లకు ప్రమోషన్లు..జీవో జారీ



కానిస్టేబుల్స్ కు తెలంగాణ ప్రభు త్వం సంక్రాంతి కానుక ప్రకటిం చింది. 1989, 1990 బ్యాచ్ లో ఎంపికైన పోలీస్ కాని స్టేబుల్స్ కు ప్రభుత్వం ప్రమోషన్ కల్పించింది. హైదరాబాద్

వివరాలు 2లో..

## హరీశ రావును 28వ తేదీ వరకు అరెస్ట్ చేయవద్దు

### పోలీసులకు హైకోర్టు ఆదేశాలు

- హరీశ్ రావుపై పంజాగుట్ట పీఎస్‌లో చక్రధర్ గౌడ్ ఫిర్యాదు
- కేసు నమోదు కావడంతో హైకోర్టులో హరీశ్ రావు క్వాష్ పిటిషన్
- హరీశ్ రావును 28వ తేదీ వరకు అరెస్ట్ చేయవద్దని మధ్యంతర ఆదేశాలు

వివరాలు 2లో..



# ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు హైదరాబాద్‌ను సిద్ధం చేస్తున్నం

- మొదటి పేజీ తరువాయి

న్యూయార్క్ , లండన్, టోక్యో, సియోల్, దుబాయ్ వంటి నగరాలతో ఫోర్త్ సిటీ పోటీ పడుతుందని చెప్పారు. ఇది దేశంలోనే గొప్ప నగరంగా ఉండబోతోందని అన్నారు. కాలుష్య రహిత నెట్ జీరో సిటీగా చేయాలని భావిస్తున్నట్టు చెప్పారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఆర్టీసీలో 3,200 ఈవీ బస్సులను తీసుకువస్తున్నామన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలకు రిజిస్ట్రేషన్, రోడ్డు పన్నును తొలగించామని చెప్పారు. ప్రకృతి విపత్తులను ఎదుర్కోవడానికి హైదరాబాద్ సిద్ధమవుతోందని, వరదలు లేని నగరంగా తీర్చిదిద్దాలనుకుంటున్నామని అన్నారు. మూసీ పునరుజ్జీవంతో 55 కిలోమీటర్ల మేర మంచినీరు ప్రవహిస్తుందని అన్నారు. హైదరాబాద్ ను చైనాకు ప్లస్ సిటీగా మార్చే వ్యూహంతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్‌ను అనుసంధానించే రేడియల్ రోడ్లు నిర్మించబోతున్నామని వెల్లడించారు ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ప్రాంతం మాన్యుఫ్యాక్చరింగ్ కేంద్రంగా ఉండబోతుందని చెప్పారు. నైపుణ్యాలు, ఉద్యోగాల కల్పనపై ప్రధానంగా దృష్టి సారించామని అన్నారు. రాష్ట్రానికి తీరప్రాంతం లేనందున డ్రైపోర్టు ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. దీనిని బందరు పోర్టుతో అనుసంధానం చేస్తామని చెప్పారు. మన ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందాలని ,మార్కెట్లు స్వేచ్ఛగా పనిచేయాలని మేము కోరుకుంటున్నామని సీఎం చెప్పారు.

# ఆదివాసీల కోసం స్టడీ సర్కిల్.. ఐటీడీఏ ప్రాంతాల్లో అదనంగా ఇందిరమ్మ ఇండ్లు: సీఎం రేవంత్

- మొదటి పేజీ తరువాయి

విషయంపై స్టడీచేయాలని అధికారులను ఆదేశించారు.

ఐటీడీఏ ప్రాంతాలకు ప్రత్యేక కోటాలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపునకు చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. తాను పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యత తీసుకు న్న తర్వాత తొలిసభను ఇంద్రవెల్లిలోనే నిర్వహించామని చెప్పారు. అధికారంలోకి రాగానే ఇంద్రవెల్లి అమరుల స్థూపాన్ని స్మృతివనంగా మార్చాలని నిర్ణయించామని అన్నారు. ఆదివాసీలు విద్య, ఉద్యోగ, ఆర్థిక అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని అన్నారు. కొమురం భీమ్ వర్ధంతి, జయం తులను అధికారిక ఉత్సవంగా నిర్వహిం చాలని అధికారులను సీఎం అధికారులను ఆదేశించారు. ఆదివాసీ ప్రాంతాల్లో రాయి సెంటర్ల నిర్మాణానికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. ఉద్యమ సమయంలో ఆదివాసీలపై పెట్టిన కేసులను ఎత్తివేస్తున్నట్టు సీఎం చెప్పారు.

ఇందిర జల ప్రభ ద్వారా ఆదివాసీల భూముల సాగులోకి తెచ్చేందుకు ఇందిర జల ప్రభ ద్వారా మరిన్ని బోర్లు వేయించనున్నట్టు చెప్పారు. ఆదివాసీ లు విద్య, ఉద్యోగ, ఆర్థిక అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని అన్నారు. విదేశాల్లో చదు
వుకునే ఆదివాసీ విద్యార్థులకు సంబంధించిపెండింగ్ ఓవర్సీస్ స్కాలర్ షిప్స్ ను క్లియర్ చేయాలని సీఎం అధికారులను ఆదేశించా రు. ఆదివాసీ గూడాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆదివాసీ రైతులు వ్యవసాయ బోర్లకు సోలార్ పంపుసెట్లు ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా నైపుణ్యగణనకు శ్రీకారం

- మొదటి పేజీ తరువాయి

అర్థవంతంగా, సులభతరంగా రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సెన్సస్ చేపట్టాలని అన్నారు.

స్కిల్ సెన్సస్ ద్వారా సేకరించిన డాటా యువతకు జీవితకాలం ఉపయోగపడేలా ఉండాలని సూచించారు. ఆర్గనైజ్డ్ సెక్టార్లతో పాటు అన్ ఆర్గనైజ్డ్ స్కిల్ డాటాను కూడా సేకరించాలని అన్నారు. స్కిల్డ్ వర్కర్లకు టీడీపీ కేంద్ర కార్యాలయంలో తాము సొంత నిధులతో శిక్షణ ఇస్తూ ఉద్యోగావకాశాలు సైతం కల్పిస్తున్నామని, ఆ మోడల్‌ను నమూనాగా తీసుకొని ఓం క్యాప్ ద్వారా యువతకు విదేశాల్లో ఉద్యోగాలు కల్పించేలా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కేవలం అరబ్ దేశాల్లో మాత్రమే కాకుండా యూరోపియన్, సౌత్ ఈస్ట్ ఏషియా దేశాల్లో స్కిల్డ్ వర్కర్లకు డిమాండ్ ఉందని, ఆయా దేశాల్లో అవసరాన్ని బట్టి స్థానికంగా శిక్షణా కార్యక్రమాలను నిర్వహించినట్లయితే సుమారు 2లక్షలమంది వరకు విదేశాల్లో ఉద్యోగావకాశాలు కల్పించవచ్చని అన్నారు. ఇందుకోసం వివిధ ప్రభుత్వ కళాశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు జర్మన్, జపనీస్ వంటి భాషలను కూడా నేర్పించాలని సూచించారు.

ప్రపంచవ్యాప్తంగా కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్, ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని అంతర్జాతీయస్థాయి డిమాండ్‌కు అనుగుణంగా యువతను తీర్చిదిద్దాలని సూచించారు. స్కిల్ సెన్సస్ పూర్తయ్యాక యువతను వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ తీసుకునేలా చైతన్యపరచాలని అన్నారు.రాష్ట్రంలో ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యాన్ని చేరుకోవడంతో పాటు పేద, మధ్యతరగతి కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే స్కిల్ సెన్సస్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. స్కిల్ సెన్సస్ డాటా సమీకృతం చేసే సమయంలో సీడాప్, ఏపీఎస్ఎస్‌డీసీ, నాప్ డాటా డబ్లింగ్ కాకుండా చూసుకోవాలని మంత్రి లోకేశ్ అన్నారు. ఈ సమావేశంలో స్కిల్ డెవలప్ మెంట్ కార్యదర్శి కోన శశిధర్, స్కిల్ డెవలప్‌మెంట్ ఎంపీ గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ భారం నుంచి విముక్తి

- మొదటి పేజీ తరువాయి

ఉచితంగా అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రకటించింది. ఆక్వా, ఎస్సీ, ఎస్టీలు, వివిధ వర్గాలకు రాయితీపై విద్యుత్‌ను అందించాలన్న నిర్ణయాన్ని అమలు చేయనున్నట్లు ప్రకటించింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన టారిఫ్ ప్రతిపాదనలపై రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్‌సీ)మూడు రోజుల పాటు విజయవాడ, కర్నూలు నగరాల్లో నిర్వహించిన బహిరంగ విచారణ శుక్రవారంతో ముగిసింది. 'విద్యుత్ చట్టం-2003కు లోబడి ప్రభుత్వం వివిధ వర్గాల వినియోగదారులకు రాయితీపై విద్యుత్‌ను సరఫరా చేసేందుకు అవసరమైన నిధులను సమకూర్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది' అని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఏపీఈఆర్‌సీ నిర్వహించిన ఈ సమావేశంలో నిపుణులు, వివిధ వర్గాలు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నుంచి పలు సూచనలు కమిషన్‌కు అందాయి. వాటిని క్రోడీకరించి..విద్యుత్ టారిఫ్ ఆర్డర్‌ను ఏపీఈఆర్‌సీ ఖరారు చేస్తుంది. ఇది ఏప్రిల్ నుంచి అమలులోకి వస్తుంది. డిస్కంలు దాఖలు చేసిన వార్షిక ఆదాయ అవసరాల నివేదికలో (ఏఆర్ఆర్) విద్యుత్ ఛార్జీలు..క్యాటగిరీల మార్పు వంటి ప్రతిపాదనలు లేవు. ఏఆర్ఆర్‌లో డిస్కంలు చూపిన లోటు మొత్తాన్ని భర్తీ చేసేందుకు ప్రభుత్వం సంసిద్ధత తెలపడంతో ఎలాంటి అదనపు భారం పడకుండా విద్యుత్ టారిఫ్‌ను ఏపీఈఆర్‌సీ ప్రకటించే అవకాశం ఉందని విద్యుత్‌రంగ నిపుణులు చెబుతున్నారు. ప్రభుత్వ ప్రకటనలో కీలక అంశాలు ఇలా ఉన్నాయి.

**విద్యుత్ సంస్థల అప్పులు, నష్టాలు.. రూ.1.01 లక్షల కోట్లు!**

విద్యుత్ సంస్థల అప్పులు, నష్టాలు రూ. 1,01,139 కోట్లకు (2024 నవంబరు నాటి లెక్కల ప్రకారం) చేరాయి. ఇందులో అప్పులు రూ. 71,762 కోట్లుకాగా..నష్టాలు రూ. 29,377 కోట్లు. దేశంలో అతి తక్కువగా సరఫరా, పంపిణీ నష్టాలు ఉన్న విద్యుత్ సంస్థల్లో రాష్ట్ర డిస్కంలు కూడా ఉన్నా అవి అప్పుల ఊబిలో కూరుకుపోయాయి. ఈ పరిస్థితి నుంచి విద్యుత్ సంస్థలను గట్టెక్కించేందుకు విద్యుత్ కొనుగోళ్లలో పారదర్శకత, వ్యయాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని తగ్గించేందుకు తక్కువ ధరకు లభ్యమయ్యే పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం.. ఇంధన పొదుపు చర్యలను ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం ఎంచుకుంది. సరాసరి సరఫరా వ్యయం (కాస్ట్ ఆఫ్ సప్లయ్), సరాసరి రెవెన్యూ రియలైజేషన్ (కాస్ట్ ఆఫ్ సర్వీస్) మధ్య అంతరాన్ని తగ్గించేందుకు తగిన చర్యలు చేపట్టేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**పీఎం కుసుమ్ కింద మరో 4 లక్షల పంపుసెట్లకు ప్రతిపాదన**

పీఎం కుసుమ్ పథకం కింద అదనంగా 4 లక్షల సౌర విద్యుత్తు వ్యవసాయ పంప్‌సెట్ల ఏర్పాటుకు కేంద్రం నుంచి అనుమతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. కేంద్రం నుంచి అనుమతులు రాగానే టెండర్ల ప్రక్రియ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ పథకం కింద మెగావాట్‌కు రూ. 1.05 కోట్ల చొప్పున గ్రాంటును కేంద్రం ఇస్తుంది. ఈ పథకం రాష్ట్రానికి అవసరం లేదంటూ వైకాపా ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయడంతో రాష్ట్రంలో ఒక్క వ్యవసాయ పంప్‌సెట్‌కు కూడా కేంద్రం నుంచి అనుమతి రాలేదు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత లక్ష వ్యవసాయ పంప్‌సెట్లను పీఎం కుసుమ్ కింద చేపట్టేందుకు కేంద్రం నుంచి అనుమతి పొందింది.

**గిరిజన సమూహాల పథకం కింద 25 వేల కనెక్షన్లు**

గిరిజన సమూహాల పథకం కింద 25,054 గృహ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి రూ. 127 కోట్లు ఖర్చు అవుతుంది. ఇందులో రూ. 48 కోట్లను కేంద్రం గ్రాంటు అందిస్తుంది.

ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సౌర విద్యుత్ ప్రాజెక్టులు

రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన విద్యుత్ వినియోగదారులకు పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద 2 కిలోవాట్ల రూఫ్‌టాప్ సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఉచితంగా అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టు కింద కేంద్రం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం మిగిలిన 40 శాతం ఖర్చును భరిస్తాయి. ఈ పథకంలో భాగంగా ఇంటి కప్పును వినియోగించుకున్నందుకు వారికి అద్దె చెల్లించడంతో పాటు.. స్మార్ట్ మీటర్లను ప్రభుత్వమే సమకూరుస్తుంది. ప్రస్తుతం ఎస్సీ, ఎస్టీలకు ప్రతి నెలా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను ప్రభుత్వం అందిస్తోంది.

## టికెట్ల ధరల పెంపును పునస్సమీక్షించండి

బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వడంలేదంటూనే అదనపు షోల ప్రదర్శనలకు ప్రభుత్వం అంగీకరిం చడాన్ని శుక్రవారం హైకోర్టు తప్పుపట్టింది. భవిష్యత్తులో ప్రజారోగ్యం, భద్రతకు సంబంధించిన విషయాల్లో పూర్తిస్థాయి ఏర్పాట్లు జరిగేలా చూసేంతవరకు వేకువజామున షోలకు అనుమతించరాదని ప్రభుత్వాన్ని ఆదేశించింది. 'గేమ్ ఛేంజర్' సినిమాకు టికెట్ల ధరల పెంపుపై జారీ చేసిన ఉత్తర్వులను 24 గంటల్లో పునస్సమీక్షించాలని ఆదేశించింది. ఈ సినిమా అదనపు షోలతోపాటు టికెట్ల ధరలను పెంచుతూ జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ హైకోర్టులో మూడు పిటిషన్లు దాఖలయ్యాయి.వీటిపై గురువారం విచారించిన జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి...శుక్రవారం మరోసారి విచారణ చేపట్టారు. "బెనిఫిట్ షోలకు అనుమతించబోమన్న ప్రభుత్వం పరోక్షంగా అనుమతిచ్చింది. తెల్లవారుజామున అదనపు ప్రదర్శనలకు ఒప్పుకొందంటే వాటిని బెనిఫిట్ షోలుగానే పరిగణించాల్సి ఉంటుంది. రాత్రి నిద్రించాల్సిన సమయంలో సినిమాలేంటి? అర్ధరాత్రి రెండు గంటలు దాటిన తర్వాత మీ పిల్లలను రోడ్లపై ఇలాగే తిరగనిస్తారా? 16 ఏళ్లు నిండని వారికి అర్ధరాత్రి సినిమాలకు, పబ్‌ల్లోకి అనుమతించరాదని ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉంటుంది. ఇలాగే నిబంధనలను ఉల్లంఘిస్తే రాత్రి 11 గంటలు దాటిన తర్వాత సినిమా థియేటర్లు, పబ్‌ల మూసివేతకు ఆదేశాలిస్తాం" అని ప్రభుత్వ న్యాయవాదిని ఉద్దేశించి న్యాయమూర్తి హెచ్చరించారు. అంతకుముందు పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ... నిబంధనల ప్రకారం రోజుకు నాలుగు ప్రదర్శనలకే అనుమతించాల్సి ఉందన్నారు. సంధ్య థియేటర్‌లో సంఘటన తర్వాత ఇకపై బెనిఫిట్ షోలు ఉండవంటూ ప్రభుత్వం విధాన నిర్ణయం ప్రకటించిందని, అయితే తెల్లవారుజామున ఉదయం 4 గంటల నుంచి ఏకంగా ఆరు షోలకు అనుమతి ఇచ్చిందన్నారు. ఈ దశలో న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ.. సినిమా ఇప్పటికే విడుదలైనందున అదనపు షోలపై ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమన్నారు. న్యాయవాది స్పందిస్తూ... టికెట్ల ధరలు ఈ నెల 11 నుంచి 19వ తేదీ వరకు అమలులో ఉంటాయని పేర్కొన్నారు.

## చంద్రబాబుకు వ్యతిరేకంగా మాట్లాడాలని.. క్షతగాత్రులకు డబ్బు కవర్లు ఇచ్చారు

- మొదటి పేజీ తరువాయి

వైకాపా అధ్యక్షుడు జగన్ బాధితులను పరామర్శించడానికి కొద్దిసేపు ముందు వైకాపా దుష్టచతుష్టయంలోని ఓ వ్యక్తి క్షతగాత్రులకు కవర్లు పంచడం ఆస్పత్రి సీసీ కెమెరాల్లో రికార్డయిందని, అక్కడున్న వైద్యులు, నర్సులు కూడా ఆ విషయం చెప్పారని పేర్కొన్నారు. శుక్రవారం నెల్లూరులో తన కార్యాలయంలో మంత్రి విలేకరులతో మాట్లాడారు. 'ఏం జీవితాలయ్యా మీవి? మానవ సమాజంలో ఉండదగ్గ వారేనా మీరు? మృగాల మధ్య పెరగాల్సిన మీరు రాష్ట్ర ప్రజల ఖర్మకాలి దుష్టచతుష్టయంగా జనం మధ్య తిరుగుతున్నారు. ఆప్తుల్ని కోల్పోయినవారు బాధలో ఉంటే, క్షతగాత్రులు ఆస్పత్రిలో చేరితే, శవాలపై పేలాలు ఏరుకోవడానికి జగన్ సిద్ధమయ్యారు. అధికారంలో ఉన్న ఐదేళ్లూ ప్రజల్ని పీల్చి పిప్పిచేశారు. మీరు ఈ రాష్ట్రంలో, సమాజంలో ఉండాల్సినవారు కాదని, ప్రజలే ఓ ఆలోచనకు వచ్చి సాగనంపినా, మీకు బుద్ధి రాలేదు' అని ఆనం తీవ్రంగా మండిపడ్డారు. బాధితులను పరామర్శించే పేరుతో జగన్ దుష్టచతుష్టయ యాత్ర చేశారని ధ్వజమెత్తారు. 'ఐదేళ్ల వైకాపా పాలనలో జగన్‌తో సహా నలుగురు తితిదేను భ్రష్టు పట్టించారు. జగన్ కొన్ని నిమిషాల్లో ఆస్పత్రికి వస్తారనగా, వారిలో ఒక వ్యక్తి చికిత్స పొందుతున్న 18 మంది వద్దకు వెళ్లి కవర్లు ఇచ్చాడు. జగన్ పరామర్శించేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వంపై, చంద్రబాబుపై విమర్శలు చేయాలని ప్రేరేపించాడు. బాధలో ఉన్న భక్తుల వద్దకు వెళ్లి ఇలా ప్రేరేపించడమేంటి? ఆ దుష్టచతుష్టయంలో తానూ ఒకడై ఊరేగుతున్న జగన్.. అత్యంత నీచ స్థితికి దిగజారార'ని ఆనం నిప్పులు చెరిగారు.

**అది పరామర్శా? దండయాత్రా?**

జగన్ భక్తులను పరామర్శించేందుకు వచ్చినట్టుగా లేదని, మందీమార్బలంతో దండయాత్రకు వచ్చినట్టుగా ఉందని ఆనం మండిపడ్డారు. 'క్షతగాత్రులంతా ఐసీయూలో ఉండటంతో సీఎం చంద్రబాబు ఆస్పత్రి నిబంధనల ప్రకారమే నడుచుకున్నారు. ఆయన వెంట వైద్యశాఖ మంత్రి, ఒకరిద్దరు తితిదే బోర్డు సభ్యుల్ని తప్ప ఎవరినీ లోనికి అనుమతించలేదు. మేమంతా బయటే ఉన్నాం. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా అలాగే పరామర్శించారు. ప్రతిపక్ష హోదా కూడా కోల్పోయిన జగన్ మాత్రం అట్టహాసంగా వచ్చారు. బాధితులను పరామర్శించేందుకు ఆయనకు ఎవరూ అడ్డు చెప్పకపోయినా రాద్ధాంతం చేశారు. ఉపముఖ్యమంత్రి పరామర్శిస్తున్నారని, 10-15 నిమిషాలు ఆగండని అధికారులు సూచిస్తే, 'ఎవరో పరామర్శిస్తుంటే నేనెందుకు ఆగాలి' అన్న అహంకారాన్ని, దర్పాన్ని ప్రదర్శిస్తూ జగన్ వందల మందితో ఆస్పత్రిలోకి ప్రవేశించారు. డాక్టర్లు వారిస్తున్నా వినకుండా వారందరితో కలిసి ఐసీయూలోకి వెళ్లారు' అని మంత్రి ధ్వజమెత్తారు.

## క్షమాపణలు చెప్పడంలో తప్పులేదు!

వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనం టోకెన్ల జారీ వేళ జరిగిన తొక్కిసలాట ఘటనపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మరోసారి స్పందించారు. తొక్కిసలాట ఘటనకు బాధ్యులైన వారిని ఉపేక్షించేది లేదన్నారు. ఈ ప్రమాదంపై క్షమాపణలు చెప్పడంలో తప్పులేదని, క్షమాపణలు చెప్పినంత మాత్రాన చనిపోయిన వారు తిరిగి రారన్నారు. ఎవరో ఏదో మాట్లాడారని అన్నింటికి స్పందించాల్సిన అవసరమైతే లేదన్నారు. ఈరోజు తిరుమల అన్నమయ్య భవన్‌లో టీటీడీ పాలక మండలి సమావేశం జరిగింది. అనంతరం బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ... తొక్కిసలాట ఘటన దురదృష్టకరమన్నారు. చిన్న చిన్న పొరపాట్లు జరిగాయని తమ దృష్టికి వచ్చిందన్నారు. తప్పిదం జరిగిందని, ఎలా జరిగిందనేది విచారణలో వెల్లడవుతుందన్నారు. విచారణను త్వరగా పూర్తి చేయాలని సీఎంను కోరుతామన్నారు. ఆ తర్వాత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే న్యాయవిచారణకు ఆదేశించినట్లు తెలిపారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో జరగకుండా చూస్తామన్నారు. మృతుల కుటుంబాలకు చెక్కులు సిద్ధం చేశామని, శనివారం ఉదయం వారి ఇళ్లకు వెళ్లి వాటిని అందజేస్తామన్నారు. మృతుల కుటుంబాల్లో ఒకరికి కాంట్రాక్ట్ ఉద్యోగం ఇస్తామని తెలిపారు.

## హరీశ్ రావును 28వ తేదీ వరకు అరెస్ట్ చేయవద్దు

తెలంగాణ హైకోర్టులో బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావుకు తాత్కాలిక ఊరట లభించింది. పంజాగుట్ట పోలీసులు తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని, అరెస్ట్ చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టులో హరీశ్ రావు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను గతంలో విచారించిన న్యాయస్థానం... హరీశ్ రావును అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది. ఈరోజు నేడు మరోసారి ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది.కౌంటర్ దాఖలు చేయాలని ఫిర్యాదుదారు చక్రధర్ గౌడ్‌కు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 28వ తేదీకి వాయిదా వేసింది. అప్పటి వరకు హరీశ్ రావును అరెస్ట్ చేయవద్దని మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది.

గత అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గంలో హరీశ్ రావుపై చక్రధర్ గౌడ్ పోటీ చేశారు. అయితే హరీశ్ రావు కక్షకట్టి తనను క్రిమినల్ కేసుల్లో ఇరికించారని, తన ఫోన్‌ను ట్యాప్ చేయించారని ఆరోపిస్తూ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో హరీశ్ రావు క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ

:తెలంగాణలో త్వరలో జరగనున్న మూడు ఎమ్మెల్సీ ఎన్నికలకు బీజేపీ అభ్యర్థులను ఖరారు చేసింది. రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు క్యాండిడేట్ల పేర్లను కాషాయ పార్టీ ప్రకటించింది. నల్గొండ-ఖమ్మం-వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సరోత్తంరెడ్డి, కరీంనగర్-మెదక్-ఆదిలాబాద్-నిజామాబాద్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్కా కొమరయ్య, కరీంనగర్-మెదక్-ఆదిలాబాద్-నిజామాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి పేర్లను బీజేపీ ఫిక్స్ చేసింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశాల మేరకు తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి 2025, జనవరి 10వ తేదీన అభ్యర్థుల పేర్లను అనౌన్స్ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా అధికార కాంగ్రెస్, ప్రతి పక్ష బీఆర్ఎస్ పార్టీల కంటే ముందే కాషాయ పార్టీ ఎన్నికల కసరత్తు మొదలుపెట్టింది. ఇందులో భాగంగానే ఆ రెండు పార్టీల కంటే ముందే అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఇప్పటికే బీజేపీ అభ్యర్థులు ప్రచారం హోరెత్తిస్తున్నారు. కాంగ్రెస్ ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉండటంతో ఆ పార్టీ నుండి పోటీ చేసేందుకు ఆశవాహులు ఎక్కువగా ఉన్నారు. దీంతో అభ్యర్థుల ఎంపికపై అధికార పార్టీ ఆచీతూచీ వ్యవహరిస్తోంది.

అన్ని సమీకరణాలను పరిగణలోకి తీసుకుని క్యాండిడేట్ల సెలక్షన్ ప్రాసెస్ చేస్తోంది కాంగ్రెస్. అభ్యర్థుల ఎంపిక కొలిక్కి వచ్చాక.. క్యాండిడేట్ల పేర్లను కాంగ్రెస్ అనౌన్స్ చేయనున్నట్లు సమాచారం. ఇక, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని మూట గట్టుకున్న ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండనున్నట్లు పొలిటికల్ సర్కిల్స్ లో ప్రచారం జరుగుతోంది. బరిలోకి దిగి ఓటమి పాలు కావడం కంటే.. పోటీ చేయకపోవడమే ఉత్తమం అని గులాబీ పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. మరీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బరిలోకి దిగుతుందా లేదా అనేది తెలియాలంటే ఆ పార్టీ అధికారంగా ప్రకటిస్తే గానీ క్లారిటీ రాదు.

## ప్రైవేట్ ట్రావెల్స్‌కు పొన్నం వార్నింగ్.. అదనపు ఛార్జీలు వసూలు చేస్తే బస్సులు సీజ్

- మొదటి పేజీ తరువాయి

ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు అదనంగా వసూలు చేస్తే ప్రయాణికులు రవాణా శాఖ అధికారుల దృష్టికి తీసుకురా వాలని పొన్నం ప్రభాకర్ ప్రయాణికులకు సూచించారు. అధికారులు ఫీల్డ్ లోనే ఉండాలని నిరంతరం తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే స్పందించాలన్నారు. అదనపు చార్జీలు వసూలు చేసినట్లు తమ దృష్టికి వస్తే బస్సులు సీజ్ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు పొన్నం. తమ ప్రభుత్వం ప్రయాణికుల భద్రత, సంక్షేమనికే ప్రాధానత్య కల్పిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. ప్రయాణికులు పండగ సమయంలో జాగ్రత్తగా గమ్య స్థానాలకు వెళ్లాలని సూచించారు.

**పండుగకు స్పెషల్ బస్సులు**

సంక్రాంతి పండుగకు ప్రయాణికులు ఇబ్బంది పడకుండా ఉండేందుక టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక చర్యలు తీసుకుంది. సంక్రాంతి పండుగకు 6432 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులు జనవరి 10 నుంచి నడుపుతున్నట్లు చెప్పారు. ప్రయాణికులకు అవసరమైతే ఆర్టీసీ మరిన్ని బస్సులు నడపడానికి సిద్ధంగా ఉందని ఆర్టీసీ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి మేజర్ బస్ స్టేషన్ దగ్గర ప్రత్యేక అధికారులు ప్రయాణికులకు ఇబ్బందులు కల్గకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

## తెలంగాణలో కానిస్టేబుళ్లకు ప్రమోషన్లు..జీవో జారీ

- మొదటి పేజీ తరువాయి

రీజియన్లోని 187 ASI లకు SI లు గా ప్రమోషన్ కల్పించింది. ఈ మేరకు DGP జితేందర్ రెడ్డి ఆదేశాలతో మల్టీ జోన్ -2 IG వి.సత్యనారాయణ ప్రమోషన్లు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు . ప్రీ ప్రమోషనల్ ట్రైనింగ్ పూర్తి చేసిన రోజునే ప్రమోషన్స్ ఇవ్వడంతో సిబ్బందిలో ఆనందోత్సవాలతో సంబరాలు చేసుకుంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.గత బీఆర్ఎస్ సర్కార్ హయాంలో పోలీస్ డిపార్ట్ మెంట్ ను పెద్దగా పట్టించుకోలేదు. కానిస్టేబుళ్ల ప్రమోషన్స్ ను నిర్లక్ష్యం చేసింది. కోర్టుల్లో కేసులున్నాయంటూ ప్రమోషన్లు ఆపేసింది. ఇతర డిపార్టమెంట్లలో తమతో పాటు జాయిన్ వారు పెద్ద పొజిషన్‌లో ఉండగా.. తాము మాత్రం ఎక్కడికక్కడే మిగిలిపోవాల్సివచ్చిందని కానిస్టేబుల్స్ బాధ పడేవారు.ఈ క్రమంలో 187 మందికి ప్రమోషన్ కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వం.

## నూతన సంవత్సరం క్యాలెండరు ఆవిష్కరించిన పిఏసిఎస్ చైర్మన్ డీసీసీబీ డైరెక్టర్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి



**సి కె న్యూస్ జనవరి 10 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్** ఈ కార్యక్రమం లో పిఏసిఎస్ వైస్ చైర్మన్ యధా కుమారస్వామి పిఏసిఎస్ డైరెక్టర్లు బొడ్డు లెనిన్, పోలుమారి విజయ, బిల్లా అమరేందర్ రెడ్డి, చాడ విజయ వెంకట్రాంరెడ్డి,మాచర్ల కానుకరాజు, మురవత్ బిక్షపతి, మడికంటి రాజయ్య, శామాల రమేష్ రెడ్డి, జంగా వీరయ్య, పిఏసిఎస్ సెక్రటరీ, పింగిలి రాజిరెడ్డి, ఆఫీస్ సిబ్బంది, ఆవుల కుమారస్వామి, బొడ్డు ప్రభుదేవ్, కలకోటి మురళీకృష్ణ, పోలుమారి ప్రవీణ్ కుమార్, రాజేందర్, మహిరాజు, గుండ్రేడ్డి యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 14 లక్షల తో నారాయణగిరి గ్రామంలో త్రాగునీటీ సౌకర్యం



**సి కె న్యూస్ జనవరి 10 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్** నారాయణగిరి గ్రామంలో రానున్న వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రామంలోని ప్రజలకు త్రాగునీటికి ఇబ్బందులు కలగకుండా స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యలి గారు నిధులు మంజూరు చేశారు.

గ్రామంలోని మడికంటి రాజయ్య ఇంటి దగ్గర బోర్ , పైప్ లైన్, పులిచెరు బండ దగ్గర బోరు , పైప్లైన్ సరోజనమ్మ బాయి దగ్గర బోరు పైపులైను ఎస్సీ కాలనీ బావి దగ్గర నుండి వాటర్ ట్యాంకు పైప్ లైన్ సింగరాయ కుంట లో బావి దగ్గర నుండి ఊర్లోకి మోటార్ పైపులైన్ మంజూరు చేశారు ఈ కార్యక్రమంలో

కాంగ్రెస్ నాయకులు వల్లపురెడ్డి రామ్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ మడికంటి రాజయ్య, మాజీ సర్పంచ్ బుద్దే రమేష్, మాజీ ఉప సర్పంచ్ పుట్ట కుమార్, మడికంటి వెంకన్న, ఇందిరమ్మ కమిటీ సభ్యులు భాష బోయిన రాజు, గంటే కృష్ణ, ఎస్ఎంసి మాజీ చైర్మన్ వక్కల కరుణాకర్, పోలేపల్లి మొగిలి, అప్పని భాస్కర్, పోలే వెంకన్న, రావుల తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు

- ఉత్తర ద్వారంలో రామయ్య దర్శనం తిలకించి భక్తులతో రామనామ స్మరణలతో మారు మోగిన ఆలయాలు



**(సి కె న్యూస్ )చేగుంట :**చేగుంట మండలకేంద్రం లో ఉన్నటువంటి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా రామయ్య ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనం ఇవ్వగా,ఆ సుందర దృశ్యాన్ని తిలకించి పులకించిన భక్తజనులు, అనంతరం ఆలయంలో

జై శ్రీరామ్... జై జై శ్రీరామ్ అంటూ జయ జయధ్వానాలు చేశారు. ఈ సందర్భంగా వేదపండితులు ముక్కోటి విశిష్టతను హాజరైన భక్తులకు వివరించారు,

ఈ సందర్భంగా ఉత్సవాలు నిర్వహణలో సహకరించిన భక్తులకు,ధాతలకు,పాత్రికేయులకు ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.


## కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి

**మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చౌదరి శ్రీనివాస్**



**(సీ కే న్యూస్)చేగుంట:**చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్సీ కమిటీ హాల్ కు 500000 లక్షలా ప్రోస్టింగ్ లెటర్ ను చేగుంట మండల్ కిసాన్ సెల్ అధ్యక్షుడు చౌదరి శ్రీనివాస్ అందజేయడం జరిగింది చెరుకు శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ఇట్టి ఈ కార్యక్రమంలో గ్రామ ఉపాధ్యక్షుడు దొరగొల్ల పోచయ్య ఎగ్గడి శేఖర్ కొమ్ము మల్లయ్య ఎగ్గడి నవీన్ మొయ్య స్వామి ఎగ్గడి మైసయ్య మొయ్య బాబు ఎర్ర స్వామి మొయ్య నవీన్ ఎర్ర భూపాల్ మొయ్య లాలు కొమ్ము ప్రసాద్ ఎగ్గడి బాబు కొమ్ము శీను ఎర్ర బాబు గొడుగుపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు

# భద్రాద్రిలో వైభవంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవం.





- ఉత్తర ద్వారంలో భద్రాద్రి రామయ్య భక్తులకు దర్శనం తిలకించి తరించిన భక్తజనం.
- వైకుంఠ రాముడిగా భక్తులకు అనుగ్రహం.
- రామనామ స్మరణలతో మారు మోగిన భద్రాద్రి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 10,** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా రామయ్య ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు జై శ్రీరామ్... జై జై శ్రీరామ్ అంటూ జయ జయధ్వానాలు చేశారు. వేద పండితులు ముక్కోటి విశిష్టతను వివరించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వీవీఐపీ, వీఐపీ సెక్టార్ లతో పాటు ఇతర సెక్టార్లలోని భక్తులు వేడుకను తిలకించారు. స్థానాచార్యులు భక్తులకు ముక్కోటి ఏకాదశి విశిష్టతను వివరించారు. అర్చకులు 108 ఒత్తుల తో వెలిగించిన హారతినికి భక్తులు అందుకున్నారు. ఉత్తర ద్వారం ద్వారా దర్శనం తర్వాత ఉత్సవ మూర్తులను మాడ వీధుల్లో ఊరేగించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్ని ఏర్పాట్లు చేశారు. ఎప్పటికప్పుడు యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ప్రతి సెక్టార్ లో ఏర్పాట్లు పర్యవేక్షణ కు జిల్లా అధికారులను, లైజన్ అధికారులను నియమించారు.

బందోబస్తు ఏర్పాట్లును ఎస్పీ రోహిత్ రాజ్ పర్యవేక్షించారు. వేడుకలకు రాష్ట్ర వ్యవసాయ, చేనేత మరియు సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి సతీమణి మాధురి రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం, పినపాక, ఇల్లందు, శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్ రావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, వికారాబాద్ కలెక్టర్ ప్రతిక్ జైన్ ఐటిడిఏ పిఓ రాహుల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ దంపతులు, ఏఎస్పీ విక్రాంత్ సింగ్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్. దేవస్థానం ఈ ఓ రమాదేవి తదితరులు హాజరయ్యారు.

గరుడ వాహనరూపుడైన రామచంద్రుడు భక్తులకు శ్రీమహావిష్ణువు అలంకారంలో దర్శనమిచ్చారు. అర్చ కులు స్వామివారికి విశేష ఆరాధన, శ్రీరామ పదాక్షరీ మంత్ర సంపుటిత అష్టోత్తర శతనామార్చన, చతుర్వే చాలు, గరుడ ప్రబంధాలు, ఇతిహాసాలు, శరణాగతి గజ్జగరుడ దండం, భక్త రామదాసు రచించిన దాశరథి శతకాన్ని పఠించారు. వైకుంఠ రాముడికి అష్టోత్తర శత హారతినిచ్చారు. భక్త రామదాసు కాలం నుంచి వస్తున్న సంప్రదాయం ప్రకారం భద్రాచలం తహసీల్దార్ శ్రీని వాస్ మూలవరులకు స్నపనం నిర్వహించారు.

ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిచ్చిన అనంతరం వైకుంఠ రాముడు తిరువీధి సేవకు తరలివెళ్లారు. చలువ చప్పర వాహనంపై పెరియాళ్వార్, నమ్మాళ్వార్, మరో వాహనంపై అందా కమ్మ వారు, హనుమత్ వాహనంపై లక్ష్మణస్వామి, గజవాహనంపై సీతమ్మ వారు, గరుడ వాహనంపై శ్రీరామచంద్ర మూర్తుల తిరువీధి సేవ సాగింది. మేళతాళాలు, భాజా భజంత్రీలు, వేదమం త్రోచ్చారణ మధ్య శోభాయమానంగా సాగింది. రాపత్తు ఉత్సవాలు ప్రారంభం.

**వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు విజయవంతం: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ .**

అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వారి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం విజయవంత కావడం పట్ల జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ హర్షం వ్యక్తం చేశారు. సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నిర్వహించామని చెప్పారు. ఈ సందర్భంగా ఉత్సవాలు నిర్వహణలో జిల్లా యంత్రాంగానికి సహకరించిన భక్తులకు, పాత్రికేయులకు ధన్యవాదాలు తెలిపారు.

## గిరిజన గ్రామాలలో సందర్శించి గిరిజనులకు అవగాహన కల్పించాలి.

### రైన్ వాటర్ ప్రాజెక్ట్ ఫౌండర్ సీఈవో కల్పనా రమేష్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 10,** అంతరించిపోతున్న గిరిజన ఆచార వ్యవహారాలు సంస్కృతి సాంప్రదాయాలు పాతకాలపు ఆదివాసి కట్టడాలు ప్రాచుర్యంలోకి తేవడానికి గిరిజన గ్రామాలలో సందర్శించి గిరిజనులకు అవగాహన కల్పించడానికి రైన్ వాటర్ ప్రాజెక్ట్ బృందం మరియు స్టూడియో పంచతంత్ర బృందాలు పర్యటిస్తున్నామని రైన్ వాటర్ ప్రాజెక్ట్ ఫౌండర్ సీఈవో కల్పనా రమేష్ అన్నారు.

శుక్రవారం ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియం ను సందర్శించి మ్యూజియం లోని కోయ కళాఖండాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజనులు పాతకాలపు కల్చర్ కు సంబంధించిన కళా ఖండాలను ఎగ్జిబిషన్ రూపంలో పర్యాటకులకు చూపడమే కాకుండా వాటిని అమ్మకాలు జరిపి వాటి ద్వారా ఉపాధి పొందాలని అన్నారు. ఈ బృందం యొక్క సభ్యుల పర్యటన ముఖ్య ఉద్దేశం గ్రామాలలో పాతకాలపు రాజుల కాలం నాటి కట్టడాలు మరియు దిగుడు బావులు మెట్ల బావుల లోని నీరు వాడకం లేకపోవడం వలన అవి పూర్తిగా చెత్తాచెదారం తో నిండిపోయి పాడు బడ్డ బావులుగా వదిలేస్తున్నారని, వాటిలోని చెత్తను తీసి ఆ నీరుని ఏ విధంగా ఉపయోగించుకోవాలో గ్రామస్తులకు పూర్తిస్థాయిలో తెలియజేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 600 బావులు వరకు మంచినీటి బావులుగా మార్చి ప్రజలకు వాడుకము లోకి తేవడం జరిగిందని అన్నారు. పర్యాటకానికి అనువుగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రామాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మరియు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ సూచనలు మేరకు ఇక్కడ ఉన్న పర్యాటక స్థలాలను గుర్తించడం జరిగిందని, అందులో ముఖ్యంగా ఐటీడీఏ ప్రాంగణంలో ఉన్న గిరిజన మ్యూజియం లో పాతకాలం నాటి కోయ కల్చర్ కు సంబంధించిన కళాఖండాలు ఎన్నో ఉన్నాయని వాటిని ఖండాంతరాల కు వ్యాపింప చేయడానికి ప్రత్యేకంగా డిజైన్ చేసి పంచతంత్ర బృందాలతో చిత్రీకరించడం జరుగుతుందని అన్నారు. పల్లె ప్రాంతాలలో నివసించే ప్రజలు ఎక్కువ శాతం పట్టణాల వైపు వెళ్లడానికి మొగ్గు చూపుతున్న, పండుగలకు ఇతర వేడుకలకు తప్పనిసరిగా వారి స్వగ్రామాలకు వస్తూ ఉంటారని, ఎందుకంటే తప్పనిసరిగా పట్టణాల కంటే పల్లెలే చాలా కట్టుబాట్ల తో ప్రజలు జీవిస్తూ ఉన్నందున పట్టణాలలో ఉద్యోగాలు చేసిన తప్పనిసరిగా వారి స్వగ్రామాల కే వచ్చి పండగలు జరుపుకొని సంతోషంగా కుటుంబంతో గడుపుతారని అన్నారు. గోదావరి చెంతనే ఉన్న గ్రామాలు ప్రకృతి అందాలకు పెట్టిన పేరని, అటువంటి ప్రకృతి పరంగా దొరికే పండ్లు ఫలాలు మరియు ఔషధ గుణాలకు సంబంధించిన ఇప్పపువ్వు, పుట్ట తేనె, నెయ్యి కాకరకాయ పచ్చళ్ళు వంటి శరీరానికి ఆరోగ్యాన్ని ఇస్తాయని, వాటిని క్రమ పద్ధతిలో డిజైనింగ్ చేసి మార్కెటింగ్ చేసుకుంటే గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు. గిరిజనులకు సరైన అవగాహన లేక వాటిని వృధా చేసుకుంటున్నారని అందుకు వారికి అవగాహన కల్పించి వాటి యొక్క గుణ గణాలను 10 మందికి తెలిసే విధంగా చేసి వారు జీవనోపాధి కల్పించుకోవడాని కి కృషి చేయడానికి ఈ గ్రామాలు పర్యటిస్తున్నామని ఆమె అన్నారు.

ఈ కార్యక్రమంలో నిహారిక, శ్రావణి, ఆదిత్య, ప్రాజెక్టు మేనేజర్ వెంకటేష్ మరియు పంచతంత్ర బృందం సభ్యులు మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి, చలపతి తదితరులు పాల్గొన్నారు.

## సాకేతపురి ఆంజనేయస్వామి ఆలయంలో ముక్కోటి సందర్భంగా ప్రత్యేక పూజలు.

**స్వామివారి ఉత్తర ద్వార దర్శన ఏర్పాట్లు.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 10,**బూర్గంపాడు మండలం, సారపాక లోని సాకేతపురి ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా సాకేతపురి ఆంజనేయ స్వామి సేవా సమితి , సాకేతపురి హనుమాన్ చాలీసా భక్త బృందం వారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు హనుమాన్ చాలీసా మండల పారాయణం 41 రోజు పూర్తయిన సందర్భంగా పూర్ణాహుతి కార్యక్రమాన్ని భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 4:30 నుండి స్వామివారికి అభిషేకము , వస్త్రాలంకరణ, అష్టోత్రము, ఆకుపూజ 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ నవంబర్ 29వ తారీఖున సాకేతపురి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రారంభమైన హనుమాన్ చాలీసా మండల పారాయణం కార్యక్రమం ప్రతిరోజు భక్తుల గృహములలో మరియు ఆలయాలలో నిర్వహించి 41 రోజులు పూర్తిచేసుకుని ఈరోజు ముక్కోటి ఏకాదశి సందర్భంగా మన ఆలయంలో పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది అన్నారు ఈ సందర్భంగా రకరకాల పూలతో ఎంతో సుందరంగా ఆలయాన్ని భక్తులు అలంకరించారు. స్వామివారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకునే విధంగా ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో సాకేతపురి ఆంజనేయ స్వామి సేవా సమితి సాకేతపురి హనుమాన్ చాలీసా భక్త బృందం మరియు అధిక సంఖ్యలో భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఏజెన్సీ దళితులను కొండ గిరిజనులుగా గుర్తించాలి...

### అల్లాడి పౌల్ రాజ్ డిమాండ్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 10,** స్థానిక అయ్యప్ప కాలనీలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం దేగల శివ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ..... ఏజెన్సీ ప్రాంతంలో జీవిస్తున్న దళితుల్ని కొండ గిరిజనులుగా గుర్తించి వారికి అన్ని రకాల హక్కులను, అవకాశాలు ప్రభుత్వం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వందల ఏళ్లుగా దళితులు కాయా కష్టం చేస్తూ శ్రమజీవులుగా గిరిజనులతో పాటు జీవిస్తున్న దళితుల్ని కొండ గిరిజనులుగా ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. ఏజెన్సీ దళితులను కొండ గిరిజనులకు గుర్తించేంత వరకు ప్రభుత్వంపై ఏజెన్సీ దళితులు ఏకతాటిపై ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మన మహానాడు నాయకులు హుస్సేన్ ,శ్యాము, దెగల వంశి, సాయి తేజ , శ్రీశాంత్,ప్రభాకర్, బర్ల రామకృష్ణ, సామేలు,ఏసు తదితరులు పాల్గొన్నారు



## ప్రైవేట్ పాఠశాలలో సంక్రాంతి ఉత్సవాలు ఘనంగా బ్రిలియంట్ స్కూల్ లో




**(సీ కే న్యూస్) చేగుంట :**వైకుంఠ ముక్కోటి ఏకాదశి సందర్భంగా చేగుంట మండల పట్టణంలో బ్రిలియంట్ ప్రైవేట్ పాఠశాలలో మకర సంక్రాంతి వేడుకలు ప్రిన్సిపల్ కృష్ణ కుమార్ ఆధ్వర్యంలో, నిర్వహిస్తూ బాలికలకు ముగ్గుల పోటీలు మరియు కైట్టులతో, ఉత్సాహంగా పిల్లలు ఆటపాటలతో, కోలాటాలతో, సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు ప్రిన్సిపల్ కృష్ణకుమార్ మాట్లాడుతూ, చేగుంట మండల ప్రజలు తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఆరోగ్యాలతో ఐశ్వర్యలతో సిరిసంపదలతో ఉండాలని అమ్మవారిని,కోరుకున్నారు, ఈ కార్యక్రమంలో, పాఠశాల ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయురాలు, బాలికలు బాలురు పాల్గొన్నారు

# సింగరేణి వ్యవసాయ గోదాం శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 10,
సత్తుపల్లి ఏరియాలోని ఎన్టీఆర్ నగర్ వద్ద గల చాకలి ఐలమ్మ మోడ్రన్ ధోబి ఘాట్ ప్రక్కన సింగరేణి వ్యవసాయ గోదాం నిర్మాణము కొరకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ కో ఆపరేషన్, చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు.

శుక్రవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆధ్వర్యంలో సత్తుపల్లి ఏరియాలోని ఎన్టీఆర్ నగర్ వద్ద గల చాకలి ఐలమ్మ మోడ్రన్ ధోబి ఘాట్ ప్రక్కన సింగరేణి వ్యవసాయ గోదాం శంకుస్థాపన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ కో ఆపరేషన్, చేనేత జౌళి శాఖమాత్యులు తుమ్మల నాగేశ్వరరావు మరియు విశిష్ట అతిధిగా సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు మట్టారాగమై పాల్గొన్నారు.

ముందుగా ముఖ్య అతిథి మరియు విశిష్ట అతిధులకు కొత్తగూడెం ఏరియా జిఎం పుష్పగుచ్చం మరియు శాలువాతో సత్కరించి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా గౌరవనీయులు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ కో ఆపరేషన్, చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ దాదాపు 34 లక్షల వ్యయంతో సింగరేణి సంస్థ వ్యవసాయదారులకు వారి పంటను దాచుకొనే సౌకర్యార్థం ఈ వ్యవసాయ గోదాంను నిర్మిస్తున్నారని, దీనిని వ్యవసాయ దారులందరూ ఉపయోగించు కోవాలని తెలియజేశారు అలాగే సత్తుపల్లిలో కావాల్సిన వివిధ సౌకర్యాలను సింగరేణి వారు చేసేలా చూడాలని ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యులకు మరియు ఏరియా జిఎంకి కూడా తెలియజేశారు. అలాగే మును ముందు కూడా గ్రామ అభివృద్ధి సింగరేణి యాజమాన్యం వారు సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా జిఎంని కోరారు. ఇంకా ఏమైనా మౌలిక సదుపాయాలు కావాల్సిన పక్షంలో వారి తరఫున ఉన్నతాధికారులతో చర్చించి ఆ సౌకర్యాలను తీర్చేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి ప్రతినిధిగా సముద్రాల సుధాకర్, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి.నరసింహారావు, జె.వి.ఆర్.ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, జే.వి.ఆర్. ఓసి సీనియర్ పిఓ కే దేవదాస్ ఇతర ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, ఆ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు

## పార్టీ ఆఫీసులపై, వ్యక్తులపై భౌతిక దాడులు సరైనవి కావు.

- కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కందుల తానేష్ గౌడ్, సంఘం గ్రామం.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి10. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంఘం గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కందుల తానేష గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.

రాష్ట్ర బిజెపి ఆఫీస్ పై చేసిన దాడి సరైనదికాదని,పార్టీ ఆఫీసులపై వ్యక్తులపై భౌతిక దాడులు సరైనవి కావని, తెలంగాణలో,కాంగ్రెస్ ప్రభుత్వము వచ్చిన తర్వాత శాంతిభద్రతలు కరువైనయని , కాంగ్రెస్ ప్రభుత్వం శాంతిభద్రతలో, విఫలమైందని ,ఇలాంటి భౌతిక దాడులు చేసి ప్రజలను ప్రక్కదారి పట్టించడానికి ప్రయత్నిమేనని హెచ్చరించినారు,.

ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన అబద్ధపు హామీలను ప్రజల్లోకి తీసుకెళ్తామని, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కందుల తానేష్ గౌడ్ మాట్లాడినారు,

## జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు





(సీ కే న్యూస్)చేగుంట: చేగుంట మండల్ జిల్లా పరిషత్ ఉన్నత చేగుంట పాఠశాలో ఘనంగ సంక్రాంతి సంబరాలు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంటలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీరజ మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన్ని నిర్వహించడం వల్ల మన సంస్కృతి, సాంప్రదాయాలు, పట్ల విద్యార్థులకు అవగాహన పెరుగుతుందని, వారు భవిష్యత్తులో అనుసరించడానికి అవకాశం ఉంటుందని, రంగవల్లుల పోటీల వల్ల, విద్యార్థుల సృజనాత్మకత ప్రదర్శించడానికి చక్కటి అవకాశం గా ఉంటుదని అన్నారు. రంగవల్లులు, గాలిపటాలలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం రఘుపతి, ఉపాధ్యాయులు రాజేశ్వర్, సుధాకర్ రెడ్డి, సురేందర్, లక్ష్మణ్, వెంకటేష్, మనోహర్, రాధా, సరస్వతి, రమా, రమాదేవి, శారద, శ్రీ వాణి ఉమామహేశ్వరి, రేఖ, శృతి, సత్తయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహణ.



గుప్పెల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు పలుసం స్వామి.

సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 10 :యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మాదాపురం గ్రామంలో, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా, పంతులు సేనాపతి వెంకటేశ్వర చారి మీడియాతో మాట్లాడుతూ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకుని స్వామివారి తీర్థప్రసాదాలు తీసుకున్నారని. మరి కుటుంబ సభ్యుల పేర్లతో గోత్రములు పేర్లతో అర్చన చేయించుకున్నారని,వచ్చిన భక్తులకు భగవంతున్ని దైవ సన్నిధిలో ప్రసాదము అందించినామని, ప్రతి సంవత్సరము ఈ దేవాలయంలో ముక్కోటి ఏకాదశి పూజా కార్యక్రమం ఉంటుందని, దేవాలయం నిర్మాణ దాతలు సోలిపురం ప్రభాకర్ రెడ్డి రంజిత్ రెడ్డి వెంకట్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మాట్లాడినరు, రోజు ఈ కార్యక్రమంలో దుపెల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు పలుసం స్వామి కుటుంబ సభ్యులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించాలి.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 10,రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం భద్రాచలం రవాణా శాఖ యూనిట్ ఆఫీస్ భద్రాచలం కార్యాలయంలో. లెర్నర్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, మోటార్ సైకిల్ రిజిస్ట్రేషన్, ఆటో రిజిస్ట్రేషన్ మరియు ఫిట్నెస్ కు వచ్చిన వాహన దారులకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై రవాణా శాఖ అధికారి సంఘం వెంకట పుల్లయ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటించడం, వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, సీటు బెల్ట్ డ్రైవింగ్, మూల మలుపుల వద్ద నిదానంగా వెళ్లడం హారన్ కొట్టడం రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు ముందురోజు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షా కాలంలలో రోడ్డుపై ప్రయాణించే



సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై వాహనదారులకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. ఈ క్రమంలో కార్యాలయం కు వచ్చిన వారితో నియమ నిబంధనలు పాటిస్తాను అనే ప్రతిజ్ఞ కూడా ప్రతి ఒక్కరితో చేయించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31, వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

ప్రతీ ఒక్కరు బాధ్యత యూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ సంఘం వెంకట పుల్లయ్య అన్నారు.

## గోదావరి తీరాన వివిధ పాఠశాలల విద్యార్థినిలచే కల్చరల్ ప్రోగ్రామ్స్.

శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ఈవో రమాదేవి.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), జనవరి 10, ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని గోదావరిలో ఏరు (రివర్ ఫెస్టివల్) కార్యక్రమంలో భాగంగా కల్చరల్ ప్రోగ్రామ్స్ వివిధ పాఠశాలల విద్యార్థినిలచే నిర్వహించడం జరిగిందని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఈవో రమాదేవి అన్నారు.

శుక్రవారం రాత్రి గోదావరి పరిసరాలలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశానుసారం గోదావరి ఘాట్ ప్రదేశాలలో ఏర్పాటుచేసిన వివిధ రకాల స్టాల్స్ మరియు గిరిజన వంటకాలు, గిరిజన కళాఖండాలు భక్తులు కొనుగోలు చేసుకుని అక్కడ ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమాల ను తిలకించారు. శుక్రవారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో ఆశ్రమ బాలికల పాఠశాల భద్రాచలం, ఆశ్రమ బాలికల పాఠశాల రేగుబల్లి, ఆశ్రమ బాలికల పాఠశాల రామచంద్రన్న పేట, కొండలరావు అభినయ నాట్య బృందం, నాట్య కళాకారుని వరలక్ష్మి శిష్య బృందం, విజయలక్ష్మి నాట్య శిశు బృందం, శ్రీ వనం శ్రీముఖి కృష్ణ శబ్దం బాలికలు నటించిన నాట్యాలను చూపరులకు ఎంతో ఆకట్టుకున్నాయని, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు కూడా ఈ సాంస్కృతిక కార్యక్రమాలను భక్తులతో కలిసి తిలకించారని 8వ తారీఖు నుండి ప్రారంభమైన ఈ కల్చరల్ ప్రోగ్రామ్స్ మూడు రోజులపాటు జరిగాయని, నేటితో ముగియనున్నట్లు ఆమె అన్నారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏ టి డి ఓ అశోక్ కుమార్, విజయం ఇంచార్జ్ వీరస్వామి, వివిధ పాఠశాలలకు చెందిన బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.



## సంక్రాంతి పండుగలకు వెళ్లే ప్రయాణికులకు.

వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ సూచనలుతెలిపినారు



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 10. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పోలీస్ స్టేషన్ ఎస్ఐ యుగేందర్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.

కొన్ని నియమాలు పాటించాలని, ఇంటి ప్రక్క వారికి చెప్పలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే మంచి భద్రత ఉంటుందని,ఇంటి చుట్టూ లైట్లు వేసి ఉంచుకోవాలని, ఇంట్లో బంగారము డబ్బు ఇంకా ముఖ్యమైన వస్తువులు పెట్టవద్దని, ఎవరైనా అనుమానం ఉన్న వ్యక్తులు కొత్త వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని,100 నెంబర్కు ఫోను చేయాలని , ఊరికి వెళ్లేవారు బైకు పైన వెళ్లేవారు హెల్మెట్ ధరించాలని,కారులో వెళ్లేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ప్రయాణికులకు సూచనలు మీడియా ద్వారా తెలియజేసినారు.

## రైతు బాంధవుడు, రైతుపక్షపాతి, సీఎం రేవంత్ రెడ్డి.

వేములకొండ గ్రామ శాఖ అధ్యక్షులు వేల్పుల వెంకటేశం .



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 10.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ . గ్రామ శాఖ అధ్యక్షులు వేల్పుల వెంకటేశం ,విలేకరులతో మాట్లాడుతూ,రాష్ట్రంలోని రైతులకు వ్యవసాయానికి పెట్టుబడి సాయంగా ప్రతి ఎకరానికి రూ. 12 వేలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని.

రాష్ట్రంలో భూమిలేని కూలీలకు కూడా రూ. 12 వేలు ఇవ్వాలని సీఎం ప్రకటించారు. జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం పూర్తిస్థాయిలో అమలు అవుతుంది.

గత పది ఏళ్లు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బి,ఆర్ఎస్ ప్రభుత్వం, కెసిఆర్ రాష్ట్రాన్ని దివాలా తీయించారని.

ఆర్థికంగా దోపిడీ చేసిన, లక్షల కోట్ల అప్పుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని నిలువునా ముంచారని.

రైతుకు చేదోడు వాదోడుగా ఉండాలని సదుద్దేశంతో ప్రభుత్వం రైతు భరోసా క్రింద ఆర్థిక సాయాన్ని పెంచిందని. గత పది ఏళ్లలో ప్రజలు కండ్లు కాయలు కాచేలా ఎదురుచూసిన కెసిఆర్ ప్రభుత్వం ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని.జనవరి 26వ తేదీ నుండి రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోంద ని.మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అమలు చేసిందని. వలిగొండ మండల పరిధిలోని బునాది గానికాలువ పూర్తి చేయుటకు 266 కోట్లు నిధులు కేటాయించిందని, మీడియా ద్వారా అన్నారు.

## మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి రూ.10 వేలు ఆర్థిక సాయం

ఓ పేదవాడికి అండగా నిలబడిన వాసుపల్లి గణేష్ కుమార్ దాతృత్వం



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 10 : అడగనదే అమ్మ అయినా అన్నం పెట్టదు.. అటువంటిది తనని నమ్మిన నియోజకవర్గ ప్రజలకు కష్టనష్టాలలో తోడుంటూ ఆదుకుంటున్న మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఓ పేదవాడు బాధలు విని తక్షణమే రూ. 10 వేలు లు అందజేసి ఓదార్పునిచ్చారు. శుక్రవారం 104 కార్యాలయం వద్దకు 42 వార్డుకు చెందిన కొండవలస మురళీమోహన్ తన పడుతున్న ఆర్థిక కష్టాలను వాసుపల్లి ముందు మొరపెట్టుకున్నాడు. అప్పుల బాధలు ఎక్కువై.. ఇంటి అద్దె కూడా చెల్లించుకోలేని పరిస్థితి వచ్చిందని తన బాధను వెల్లబుచ్చుకున్నాడు. ఆయన కష్టాలు ను ఓపికగా విన్న దక్షిణ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తాను అందిస్తున్న సేవలో భాగంగా సొంత నగదును రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ పేదలు బాధలు పట్టిన కూటమి ప్రభుత్వంలో చాలా అన్యాయాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పథకాలు సంక్షేమం అందగా పేద ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న తిరుపతి ఘటనలో స్వామివారి దర్శనానికి కూడా నోచుకోని పేదవాళ్ళు తొక్కిసలాటలో చనిపోవడం ఎప్పుడు జరగలేదన్నారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోవడమే కాకుండా, కుటుంబం పండుగ సమయంలో పూర్తిగా చీకటమయంలోకి వెళ్ళిపోయారన్నారు. కూటమి ప్రభుత్వం చేతకాని తనంతో ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని దుయ్యబట్టారు. నిజాయితీతో కూడిన సంక్షేమ పాలన అంటే తమ అధినేత జగన్ అన్నను చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. జగనన్నతోనే మళ్లీ ప్రజలకు మంచి రోజులు వస్తాయని వాసుపల్లి గణేష్ కుమార్ తెలియజేశారు.

## వైకుంఠ ఏకాదశి ఉత్తరద్వార దర్శనం సందర్భంగా పూజల్లో పాల్గొన్న కొత్వాల దంపతులు



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 10,**వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం (ముక్కోటి) సందర్బంగా శుక్రవారం తెల్లవారు జామున భద్రాచలంలో జరిగిన ప్రత్యేక పూజల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొన్నారు. ఉత్తరద్వార దర్శనంలో పాల్గొన్న లిరాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, మాజీ ఎం.ఎల్.సి బాలసాని లక్ష్మి నారాయణ, మహబూబాబాద్ ఎం.పి. పోరిక బలరాం నాయక్ లతో పాటు కొత్వాల భద్రాచలం రామాలయంలో పూజల్లో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాల్లో కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, భక్తులు పాల్గొన్నారు.

## రుద్రంపూర్ లోని సి ఈ ఆర్ క్లబ్ ను సందర్శించిన కొత్తగూడెం ఏరియా జిఎం జీవీ కోటిరెడ్డి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 10,**రుద్రంపూర్ లోని సిఈఆర్ క్లబ్ ను డిజిఎం (పర్సనల్), కొత్తగూడెం ఏరియాతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు రుద్రంపూర్, గౌతంపూర్ మరియు పరిసర ప్రాంతాల నివాసం ఉంటున్న ఉద్యోగులకు వారి కుటుంబ ఫంక్షన్స్ చేసుకొనుటకు వీలుగా ఉన్నటువంటి గౌతంపూర్ కమిటీ హాల్ మరియు రామవరం కమ్యూనిటీ హాల్ తోపాటు సిఈఆర్ క్లబ్ ను కూడా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం జీవి కోటిరెడ్డితో పాటు డిజిఎం (పర్సనల్ ) బి. శివ కేశవరావు, జీకే ఓసి సంక్షేమాధికారి ఖలీల్, సివిల్ సూపర్వైజర్, సిఈఆర్ క్లబ్ కేర్ టేకర్ పాల్గొన్నారు.

## వసతి గృహాలను ఆకస్మిక తనికి నిర్వహించిన న్యాయమూర్తి జి.భానుమతి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 10,**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి, శుక్రవారం పాల్వంచలోని మూడు వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. నవభారత్ లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహము, ప్రభుత్వ గిరిజన బాలుర వసతిగృహం, షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహములను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సదుపాయాలు కల్పించాలని ప్రిన్సిపాల్ మరియు వార్డెన్ కు ఆదేశించారు. ఈ సందర్బంగ వసతి గృహం లోని తరగతి గదులు, కిచెన్ రూం, స్టోర్ రూమ్ లను న్యాయమూర్తి పరిశీలించారు. పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని హాస్టల్ సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహర మెనూ ను పరిశీలించి నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని హాస్టల్ వార్డెన్ కు తెలిపారు. షెడ్యూల్ కులాల బాలురు వసతి గృహం, పాల్వంచ లో ఆహారపు మెనూను సరిగా పాటించని సిబ్బంది పట్ల న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేసారు. న్యాయ మూర్తి తో పాటు సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు తనిఖీ లో పాల్గొన్నారు.

## రాష్ట్ర బిజెపి పార్టీ ఆఫీసుపై, వ్యక్తులపై భౌతిక దాడులు సరైనవి కావు.

- బిజెపి రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ ఏలే చంద్రశేఖర్, యాదాద్రి భువనగిరి జిల్లా .
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత శాంతి భద్రతలో విఫలమైంది.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి10.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని యాదాద్రి భువనగిరి జిల్లా కి చెందిన బిజెపి రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ ఏల చంద్రశేఖర్, మీడియాతో మాట్లాడుతూ.

రాష్ట్ర బిజెపి ఆఫీస్ పై చేసిన దాడి సరైనదికాదని,పార్టీ ఆఫీసులపై వ్యక్తులపై భౌతిక దాడులు సరైనవి కావని, తెలంగాణలో,కాంగ్రెస్ ప్రభుత్వము వచ్చిన తర్వాత శాంతిభద్రతలు కరువైనయని , కాంగ్రెస్ ప్రభుత్వం శాంతిభద్రతలో, విఫలమైందని ,ఇలాంటి భౌతిక దాడులు చేసి ప్రజలను ప్రక్కదారి పట్టించడానికి ప్రయత్నిమేనని హెచ్చరించినారు,.ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన అబద్ధపు హామీలను ప్రజల్లోకి తీసుకెళ్తామని, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ ఏల చంద్రశేఖర్ మాట్లాడినారు,

## సహకార రంగం అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి సాధ్యం పి వి యన్ మాధవ్



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి10 :** సహకార రంగం అభివృద్ధి చెందితేనే అన్ని రంగాలు అభివృద్ధి చెంది దేశాభివృద్ధికి దోహదపడుతుందని మాజీ శాషనమండలి సభ్యుడు,రాష్ట్ర బిజేపి ఉపాధ్యక్షుడు పి వి యన్ మాధవ్ అన్నారు.గురువారం సాయంత్రం స్థానిక ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో. సహకారభారతి ఉత్తరాంధ్ర మహాసభలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.మహారాష్ట్ర, పంజాబ్,గుజరాత్ రాష్ట్రాల్లో సహకార రంగం అభివృద్ధి చెందడం వల్లనే వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం అభివృద్ధి చెంది యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పడ్డాయని అన్నారు.మన రాష్ట్రంలో మరుగున పడిపోయిన సహకార రంగాన్ని పునః జీవనాన్ని కలిగించడానికి సహకార భారతి సంస్థ పూనుకోవడం ముదావహమని కొనియాడారు.శరద్ పవార్,నితిన్ గడ్కారీ,విలాసరావ్ దేశ్ ముఖ్ వంటి నాయకులు సహకార రంగం నుండే రాజకీయాలను ప్రారంభించి జాతీయ స్థాయిలో ఉన్నత స్థాయికి చేరుకోగలిగారని అన్నారు.ఉత్తర భారతదేశంలో అభివృద్ధి చెందిన సహకార రంగం కొన్ని రాజకీయ కారణాల వలన దక్షిణాదిలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో మరుగున పడిందని,మరలా ఈ సహకార రంగాన్ని బలోపేతం చేయడానికి కేంద్ర సహకార శాఖ మంత్రి అమిత్ షా క్రుషి చేస్తున్నారని,ఈ సంవత్సరం బడ్జెట్ లో సహకార రంగం ద్వారా పేదరిక నిర్మూలనకు లక్ష కోట్ల రూపాయలు పెట్టారని అన్నారు.దేశంలో ప్రతీ గ్రామంలో ఒక సహకార సంఘం ఉండేలా పని చేయడానికి సహకారభారతి జాతీయ మహాసభలలో తీర్మానం చేసి మన రాష్ట్రంలో కూడా సహకార రంగం అభివృద్ధికి రాష్ట్ర అధ్యక్షుడు డా.అడ్డూరి శ్రీనివాసరావు, జాతీయ కార్యనిర్వహక సభ్యురాలు టి.జానకీదేవి క్రుషి చేయడం అభినందనీయమని అన్నారు.ఉత్తరాంధ్ర ఆరు జిల్లాల్లో సమన్వయకర్తలు మమ్ముల తిరుపతిరావు, సర్వదేవుళ్ళు ఆధ్వర్యంలో సంఘాల బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆరు జిల్లాల కన్వీనర్లు,కో కన్వీనర్లు,మహిళా ప్రముఖ్ లుగా ఎంపికైన వారిని అభినందించారు.విశాఖపట్నం జిల్లా కన్వీనర్ జంగం జోషి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు డా.అడ్డూరి శ్రీనివాసరావు, జాతీయ కార్యనిర్వహక సభ్యురాలు టి.జానకీదేవి, ఉత్తరాంధ్ర సమన్వయకర్తలు మమ్ముల తిరుపతిరావు,అమరా సర్వదేవుళ్ళు,రౌతు సాంబమూర్తి,మార్పిన అప్పలనాయుడు,జి.హరీష్ కే.హటకేశ్వరీ,రమణాజీ,కోన ప్రకాష్, ఈశ్వరరావు,మ్రుత్యుంజయరావు,బాల కిషోర్, బిజేపి నాయకులు రామకుమార్ తదితరులు పాల్గొన్నారు.చిన శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు మజ్జి సిరి సహస్ర మాట్లాడుతూ సంస్కారవంతమైన సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని, సహకార భారతి ద్వారా స్వచ్ఛంద సంస్థలను ఒక దగ్గరికి చేర్చి సామాజిక సేవల ద్వారా సహకార రంగాన్ని అభివృద్ధి చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం చాలా మంచి కార్యక్రమని అన్నారు.సహకారభారతి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ అడ్డూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ సహకారభారతి ద్వారా దేశ వ్యాప్తంగా సహకార సంఘాలను బలోపేతం చేసే కార్యక్రమం చేపట్టి యువతకు ఉపాధి అవకాశాలు,వ్యవసాయ రంగం అభివృద్ధికి సహకరిస్తామని,జిల్లాల వారీగా కమిటీలు వేసి సహకార ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్తామని అన్నారు.సహకారభారతి ఉత్తరాంధ్ర కో ఆర్డినేటర్ మమ్ముల తిరుపతిరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యురాలు టి.జానకీదేవి,కెనరా బ్యాంకు విశ్రాంత చీఫ్ మేనేజర్ పి.ప్రభాకరరావు,అమరా సర్వదేవుళ్ళ,రుక్మాకరరావు

రౌతు సాంబమూర్తి,మార్పిన అప్పలనాయుడు,బలగ రాధ,దవడ కొండబాబు,గెద్ద చిరంజీవి,పద్మలత,సంతోష్ ప్రవళ్ళిక,భవాని తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఎయిర్ పోర్టు స్థల పరిశీలనకు కేంద్ర బృందం రాక.

- 20న విమానాశ్రయ ఏర్పాటు స్థల పరిశీలన.
- కొత్తగూడెంలోని పలు ప్రాంతాలలో పర్యటన .
- బృందం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు .
- విమానాశ్రయం ఏర్పాటుతో యువతకు ఉద్యోగాలు
- మారనున్న జిల్లా రూపురేఖలు .
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల వెల్లడి



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 10,** కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు తధ్యమని, ఈనెల 20న కొత్తగూడెం లోని పలు మండలాలలో ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బృందాలు పర్యటిస్తాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఇటీవల కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుని కలిసి కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని కోరిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నిర్మాణానికి సంబంధించి గతంలో సూచించిన కొత్తగూడెం పరిసర ప్రాంతంలో భూములు అనుకూలంగా లేవని అనుమతి నిరాకరించగా, కొత్తగూడెం పరిధిలోని కొత్తగూడం, చుంచుపల్లి, సుజాతనగర్ మండలాలలో పలు భూములను గుర్తించామని, అక్కడ సర్వే నిర్వహించాలని ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకి లేఖ రాశారు. ఆ లేఖకు కేంద్ర మంత్రి బదులిస్తూ, ఎయిర్ పోర్టు నిర్మాణానికి సాధ్యసాధ్యాల పరిశీలనకు ప్రత్యేక బృందం రావాల్సి ఉంటుందని, అందుకు అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని లేఖలో పేర్కొన్నారు. దీనికి స్పందించిన మంత్రి తుమ్మల,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని స్వయంగా కలిసి అంశాన్ని వారికి వివరించారు. తక్షణమే స్పందించిన ముఖ్య మంత్రి అందుకు అవసరమయ్యే నిధుల విడుదలకు ప్రత్యేక జీవో విడుదల చేశారు. దీంతో నిధులు మంజూరయ్యాయి. ఈ అంశాన్ని మంత్రి తుమ్మల కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు గారికి లేఖలో వివరించారు. అలాగే త్వరితగతిన సర్వే నిర్వహించేల ఆదేశాలు జారీ చేయాలని కోరారు. జిల్లాలో అనువైన స్థలం కోసం సర్వే నిర్వహించేందుకు పలు ప్రాంతాలను గుర్తించామని ఆ భూముల సాధ్యాసాధ్యాలు నిర్ధారించేలా చొరవ చూపాలని కోరారు.

**20న ప్రత్యేక బృందం జిల్లాలో పర్యటన...**

మంత్రి తుమ్మల విజ్ఞప్తి మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటు సాధ్యాసాధ్యాల పరిశీలనకు ప్రత్యేక బృందం వస్తున్నట్లు వెల్లడించారు. ఈ బృందం పర్యటనకు కావలసిన అన్ని ఏర్పాట్లు చూడాలని జిల్లా కలెక్టర్ ని మంత్రి తుమ్మల ఆదేశించారు. ఎక్కడ కూడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా రెవెన్యూ యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తగూడెం పరిసరాల్లో విమానాశ్రయం ఏర్పాటు చేస్తే జిల్లా రూపు రేఖలు మారనున్నాయన్నారు. ఇప్పటికే కొత్తగూడెం పాల్వంచ కలిపి కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదించిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

**విమానాశ్రయం తో రూపురేఖలు మారనున్న కొత్తగూడెం...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. విమానాశ్రయం ఏర్పాటుతో కొత్తగూడెం జిల్లా రూపు రేఖలు మారుతాయన్నారు. వేలాదిమంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి పేర్కొన్నారు. వాణిజ్యపరంగా, పర్యాటకపరంగా, పారిశ్రామికపరంగా అభివృద్ధికి విమానాశ్రయం ఎంతో దోహదం చేస్తుందన్నారు. దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం, సింగరేణి గనులకు పేరుగాంచిన కొత్తగూడం మరియు అశ్వాపురంలో భారజల పరిశ్రమకు దేశ విదేశాల నుంచి పర్యాటకులు సైతం వచ్చేందుకు ఈ విమానాశ్రయం ఎంతగానో దోహదపడుతుందన్నారు.

**సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు...**

విమానాశ్రయం ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారం మరవలేనిదన్నారు. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేశారని, ఎయిర్ పోర్టుకు కావలసిన భూములను గుర్తించేందుకు సహాయ సహకారాలు అందించారన్నారు. అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో ఘనంగా సంక్రాంతి వేడుకలు



**సికె న్యూస్ ప్రతినిధి ఎన్టీఆర్ సర్కిల్ ఖమ్మం:**

స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో విద్యార్థులు ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు జరుపుకున్నారు. విద్యార్థులు అందమైన రంగవల్లులు తీర్చి వాటిలో గొబ్బెమ్మలను ఉంచి , వాటి చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ నాట్యం చేశారు. హరిదాసు వేషంలో విద్యార్థి రమణ పాటలు పాడుతూ అందర్నీ ఆకర్షించాడు. విద్యార్థులు పరమాన్నం , పొంగలి వండి ఉపాధ్యాయులకు ప్రసాదంలా పంచిపెట్టారు.

ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్ మాట్లాడుతూ సంక్రాంతి ప్రాశస్త్యాన్ని , విశిష్టతను తెలుపుతూ ఆంధ్రులకు ముఖ్యమైన పండుగ సంక్రాంతి అని , రైతులు ధాన్యం ఇంటికి చేరడంతో సంతోషంతో ఈ పండుగ జరుపుకుంటారని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీమతి శ్రీవిద్య, పాఠశాల ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్ , వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి నివేదిత, డీన్ , ప్రైమరీ ఇంచార్జ్ రమాదేవి , ప్రీ ప్రైమరీ ఇన్చార్జిలు ఉమా గార్లు , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బిజెపి పార్టీ ఆఫీసుపై, వ్యక్తులపై భౌతిక దాడులు సరైనవి కావు.

- బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి .
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత శాంతి భద్రతలో విఫలమైంది.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి10.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కుడు పెల్లి గ్రామానికి చెందిన , బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, మీడియాతో మాట్లాడుతూ.

రాష్ట్ర బిజెపి ఆఫీస్ పై చేసిన దాడి సరైనదికాదని,పార్టీ ఆఫీసులపై వ్యక్తులపై భౌతిక దాడులు సరైనవి కావని, తెలంగాణలో,కాంగ్రెస్ ప్రభుత్వము వచ్చిన తర్వాత శాంతిభద్రతలు కరువైనయని , కాంగ్రెస్ ప్రభుత్వం శాంతిభద్రతలో, విఫలమైందని ,ఇలాంటి భౌతిక దాడులు చేసి ప్రజలను ప్రక్కదారి పట్టించడానికి ప్రయత్నిమేనని హెచ్చరించినారు,.

ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన అబద్ధపు హామీలను ప్రజల్లోకి తీసుకెళ్తామని, బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి మాట్లాడినారు,

## ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న వి ఎం ఆర్ డి ఏ చైర్పర్సన్ ఎం వి ప్రణవ్ గోపాల్



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 10 :** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వి ఎం ఆర్ డి ఏ చైర్పర్సన్ ఎం వి ప్రణవ్ గోపాల్ శుక్రవారం వేకువజామున సింహాచలం ఆలయంలో ఉత్తర ద్వార తొలి దర్శనం చేసుకున్నారు.మేళ తాళాలు, మంత్రోర్చనల మధ్య ఆలయం చుట్టూ జరిగిన ఉత్సవ మూర్తుల ఊరేగింపులో పాల్గొన్నారు. అంతరాలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉత్తర ద్వార దర్శనం చేసుకోవడం అద్భుతమైన అనుభూతిని ఇచ్చిందని చెప్పారు. స్వామి వారి కరుణా కటాక్షాలు ప్రజలందరి మీద ఉండాలన్నారు.తదుపరి మురళీనగర్ దరి వైభవ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కూడా ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి

- అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ
- రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు
- ప్రమాదాలు జరిగితే దగ్గరిలోని ఏ ఆసుపత్రికి తరలించాలో మ్యాపింగ్ చేయాలి
- ఎన్.హెచ్. పై ప్రమాదం జరిగితే 1033 సంప్రదించాలి
- ప్రతి పాఠశాల వద్ద స్కూల్ జోన్ బోర్డు ఉండాలి
- రద్దీ ఉన్న ప్రాంతాల్లో రోడ్డు ఆక్రమణలు తొలగింపు
- రోడ్డు ప్రమాదాల నియంత్రణపై సమావేశంలో అదనపు కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం జనవరి 10:-**రోడ్డు భద్రత ప్రమాణాలపై ప్రజల్లో అవగాహన కు విస్తృతంగా ప్రచారం చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు.

శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ రోడ్డు ప్రమాదాల నియంత్రణపై సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల వద్ద తప్పనిసరిగా స్కూల్ జోన్ సంబంధిత బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు.

జిల్లాలోని జాతీయ రహదారులు, మెయిన్ రోడ్డులలో అధికంగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను మార్క్ చేసుకొని, ప్రమాదాలు జరిగితే దగ్గరిలోని ఏ ఆసుపత్రికి తరలించాలి అనే విషయమై మ్యాపింగ్ చేయాలని, యాక్సిడెంట్ స్పాట్ సమీపంలోని ఆసుపత్రులలో కనీస అత్యవసర సేవలు అందుబాటులో ఉండేలా బలోపేతం చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు.

జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే 1033 కు ఫోన్ చేయాలని, దీనిపై ప్రజలకు తెలిసే విధంగా విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద స్పీడ్ లిమిట్ బోర్డులను, యాక్సిడెంట్ ప్రోన్ ఏరియా స్టిక్కర్లను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.

జిల్లాలో ఆర్టీసీ బస్సులు బస్ స్టాప్, బస్ బే ల వద్ద ఆపేలా డ్రైవర్లకు సూచనలు జారీ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై ప్రభుత్వంలోని డ్రైవర్లు, ఆర్టీసీ డ్రైవర్లకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అంబులెన్స్ వచ్చేందుకు ఆటో అడ్డ వద్ద ఇబ్బందులు రాకుండా ట్రాఫిక్ నియంత్రణ కు చర్యలు తీసుకోవాలని అన్నారు.

జిల్లాలో రద్దీ అధికంగా ఉండే ప్రాంతాలలో రోడ్లపై ఆక్రమణలు ఉంటే వాటి తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

హెల్మెట్ ధరించకపోవడం, త్రిబుల్ రైడింగ్, మద్యం తాగి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, అతివేగం వంటివి ప్రమాదకరమని, చట్ట ప్రకారం నేరమని ప్రజల్లో అవగాహన కల్పించి, చైతన్యం తేవాలన్నారు.

ఈ సమావేశంలో ఎస్ఇ ఆర్ అండ్ బి హేమలత, డిపిఓ ఆశాలత, డిఎం%డ%హెచ్ఓ డా. కళావతి బాయి, ఆర్టీవో వెంకటరమణ, ఏసీపీ శ్రీనివాసులు, విద్యా శాఖ ఆర్ఎంఓ రాజశేఖర్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆర్ఎంఓ డా. రాంబాబు, లారీ ఓనర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రఘురాం ప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత.....

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు
- రైతులు లాభసాటి పంటలను సాగు చేయాలి
- నూతన సహకార సంఘాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలి
- సత్తుపల్లి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ, సింగరేణి వ్యవసాయ గోదాం పనులకు శంకుస్థాపన, కో ఆపరేటివ్ సొసైటీ, జి.పి. భవనాలను ప్రారంభించిన మంత్రి తుమ్మల



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి 10:**
రైతాంగ సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యతగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

శుక్రవారం మంత్రి సత్తుపల్లి మండలంలో పర్యటించి సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డా. మట్టా రాగమయి దయానంద్ తో కలిసి పలు రోడ్డు నిర్మాణ, సింగరేణి వ్యవసాయ గోదాం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, కో ఆపరేటివ్ సొసైటీ, జి.పి. భవనాలను ప్రారంభించారు.

బుగ్గపాడు గ్రామంలో బుగ్గపాడు ఆర్ అండ్ బి రోడ్డు నుండి నాగుపల్లి ఆర్ అండ్ బి రోడ్డు వరకు రోడ్డు నిర్మాణ పనులకు, కాకర్లపల్లి గ్రామంలో బి.టి., సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి కాకర్లపల్లి గ్రామంలో నిర్మించిన కోపరేటివ్ సొసైటీ భవనాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, కొత్తగూడెం- పాల్వంచ ప్రాంతంలో కొత్త విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, ఈ నెలలో బృందం పర్యటన కూడా ఉంటుందని అన్నారు. పొలాలకు నీరు, పిల్లలకు చదువు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

సత్తుపల్లి నియోజకవర్గం ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిని అందించిందని అన్నారు. బేతుపల్లి కాలువ తన హయాంలో పూర్తి చేశామని, వేంసూరు మండలం నేడు పచ్చగా తయారయిందని అన్నారు. ఆ మండలంలో యువత అమెరికాలో సంపాదించి నేడు హైదరాబాదులో సాఫ్ట్ వేర్ కంపెనీలు ప్రారంభించారని , 40 ఏళ్ళ క్రితం త్రాగునీరు లేని గ్రామాలు నేడు పంటల మయం చేశామని తెలిపారు.

సత్తుపల్లి నియోజకవర్గంలో కొత్త వ్యవసాయ సహకార సంఘాలు అవసరమైతే స్థానిక ఎమ్మెల్యేతో సమన్వయం చేసుకుని ప్రతిపాదనలు పంపాలని మంత్రి సూచించారు. సహకార సొసైటీలను బలోపేతం చేయడం ద్వారా ఎరువులు, గోదాములే కాకుండా యంత్ర సామాగ్రి కూడా అందించే కార్యక్రమం శ్రీకారం చుడుతున్నామని అన్నారు.

రైతుల ముఖాలలో చిరునవ్వు ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశారని, రైతు బీమా క్రింద 3 వేల కోట్లు, రైతు బంధు క్రింద 7600 కోట్లు అందించారని అన్నారు. జనవరి 26 నుంచి రైతు భరోసా క్రింద రైతుల ఖాతాలలో దాదాపు 10 వేల కోట్లు జమ చేయబోతున్నామని అన్నారు.

రాబోయే పంట సీజన్ నుంచి రైతులకు పూర్తి స్థాయిలో పంట బీమా కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు కష్టంగా ఉన్నప్పటికీ రైతుల సంక్షేమం కోసం దాదాపు మొదటి సంవత్సరం 40 వేల కోట్లు ఖర్చు చేశామని, మార్చి లోపుల మరో 10 వేల కోట్లు రైతాంగ పథకాల కోసం ఖర్చు పెడతామని అన్నారు.

కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, కాకర్లపల్లి గ్రామంలో బీటి రోడ్డు, సహకార సంఘం భవనం నేడు ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని, సహకార సంఘం ద్వారా రైతులు లబ్ధి పొందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. మన వ్యవసాయ శాఖ మంత్రి స్వయంగా రైతు గనుక, రైతుల కష్టనష్టాలు తెలుసుకొని దానికి అనుగుణంగా పథకాలను ప్రవేశ పెడుతున్నారని అన్నారు.

సన్న రకం వడ్లకు బోనస్ అందించడం వల్ల ప్రతి రైతుకు ఎకరానికి 10 నుంచి 15 వేల వరకు లాభం వచ్చిందని అన్నారు. రైతులు పండించే పంటకు బీమా కల్పించే దిశగా ప్రభుత్వం పూర్తి ప్రీమియం చెల్లిస్తూ పంటల బీమా పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుందని అన్నారు.

పెండింగ్ లో ఉన్న సీతారామ ఎత్తిపోతల పథకం పనులకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించారని, త్వరలో యాతాలకుంట వద్ద టన్నెల్ పూర్తి చేసుకుని సత్తుపల్లి, వేంసూరు మండలాలు సస్యశ్యామలం అవుతాయని అన్నారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాలకు అభివృద్ధి పనుల కోసం డి.ఎం.ఎఫ్.టి. నిధులు, రైతులకు ఉపయోగపడే చెక్ డాం, పొలాలకు వెళ్లే దారులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు.

అనంతరం సత్తుపల్లి మండలానికి చెందిన 59 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమాలలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి మండల తహసీల్దార్ యోగేశ్వర రావు, సొసైటీ అధ్యక్షులు, కార్యవర్గం సభ్యులు, సత్తుపల్లి పట్టణ, మండలం ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# విరిసిన రంగవల్లుల వైభవం...






**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**తెలుగుదనం ఉట్టిపడేలా సృజనాత్మకతకు అద్దం పట్టేలా

స్థానిక గుట్టల బజార్ లోని, మాన్ ఫోర్ట్ హై స్కూల్ ప్రాంగణంలో విద్యార్థులు మరియు పేరెంట్స్ ముగ్గులు వేసి అలరించారు. ఈ సంక్రాంతి సంబరాలు భాగంగా బాపూ బొమ్మలు ముత్యాల ముగ్గులు , శీర్షికతో విద్యార్థులు, రంగవల్లుల పోటీలను శుక్రవారం నిర్వహించారు. సాంప్రదాయ దుస్తులు ధరించి ముగ్గుల పోటీల్లోని పాల్గొన్న విద్యార్థులు మరియు పేరెంట్స్ పండుగ వాతావరణం నెలకొంది

భోగి మకర సంక్రాంతి కనుమ విశేషాలతో కూడిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ జాన్ పాల్ మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులకు పండగ గురించి, వాటి విశ్లేషణ గురించి అవగాహన మరింత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బ్రదర్ జాన్ పాల్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పేరెంట్స్ మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి సౌజన్యంతో ముగ్గుల పోటీలు

- నేలకొండపల్లిలో విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన పొంగులేటి మాధురి
- కూసుమంచిలో విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన పొంగులేటి శ్రీలక్ష్మి రెడ్డి
- ఒక్కో మండలం నుంచి 500మందికి పైగా మహిళలు హాజరు



**సికె న్యూస్ ప్రతినిధి నేలకొండపల్లి / కూసుమంచి :** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సౌజన్యంతో పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ముగ్గుల పోటీలు జరుగుతున్నాయి. అందులో భాగంగా శుక్రవారం నేలకొండపల్లి, కూసుమంచి మండలాల్లో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఒక్కో మండలం నుంచి 500 మందికి పైగా మహిళలు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటారు. పండుగకి రెండు రోజుల ముందే ఆయా మండలాల్లో పండుగ కోలాహలం కనిపించింది. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి నేలకొండపల్లి మండలంలో మంత్రి పొంగులేటి సతీమణి పొంగులేటి మాధురి, కూసుమంచి మండలంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సతీమణి పొంగులేటి శ్రీ లక్ష్మి రెడ్డి హాజరై బహుమతులు అందించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకీ పార్టిసిపేషన్ బహుమతిని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తో పాటు రెండు మండలాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

- తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచన మేరకు ముగ్గుల పోటీల నిర్వహణ
- నేలకొండపల్లి,కూసుమంచి మండలాల్లో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు
- గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేసిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి మాధురి



**సికె న్యూస్ ప్రతినిధి,నేలకొండపల్లి :** తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనతో పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి, కూసుమంచి మండలాల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ పోటీలకు ముఖ్య అతిథిగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి మాధురి హాజరయ్యారు.ముగ్గులు పోటీలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.పోటీలో పాల్గొన్న మహిళలు వేసిన రంగురంగుల ముగ్గులు చూపరులను ఆకట్టుకున్నాయి.ముగ్గుల పోటీలను తిలకించిన మంత్రి సతీమణి మాధురి పోటీలో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుకు పోతున్నారన్నారు. సంక్రాంతి పండుగ కుటుంబ సభ్యుల మధ్య ప్రతి ఒక్కరూ సంతోషం గా జరుపుకోవాలని ఆమె అన్నారు.

## సమగ్ర అభివృద్ధి మరియు సంక్షేమమే తుమ్మల ధ్యేయం -మేయర్ నీరజ



**సికె న్యూస్ ప్రతినిధి:**ఖమ్మం జిల్లా ఖమ్మం నగర సమగ్ర అభివృద్దే ధ్యేయంగా మంత్రి తుమ్మల నాగేశ్వరావు పనిచేస్తున్నారని ఖమ్మం నగరపాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. ప్రజా సమస్యలన్నింటిని ప్రజా సర్కార్ పరిష్కరిస్తుందన్నారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజా సమస్యలు తమ దృష్టికి రాగానే వెను వెంటనే చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు సూచనల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 30,32.33,34,36,47, 48 డివిజన్ లో పంపిణీ చేసాము, తుమ్మల వివిధ కార్యక్రమాల్లో పని ఒత్తిడి కారణంగా రాలేకపోయారని, అందుకే చెక్కులను ఆలస్యం చేయకుండా సకాలంలో లబ్ధిదారులకు అందజేయాలని తమకు సూచించారని మేయర్ నీరజ వివరించారు.కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు ఎర్రం బాలగంగాధర్ తిలక్ మరియు - 46 డివిజన్ కార్పొరేటర్ కన్నన్ లక్ష్మీప్రసన్న ఎస్టీ సేల్ అధ్యక్షుడు దేవత శంకర్ నాయక్, రమేష్ గౌడ్, శ్రీశైలం, చట్టు మంగ,లింగం పల్లి సైదులు దేవత దివ్య, ముద్దు కృష్ణ, శ్రీను,, అప్పల రవి టి రాంబాబు సాదే శంకర్ తురక వీరభద్రమ్
పిడుగు మల్లికార్జున్,పిడుగు ఉపేందర్ , బెడదమ్ సత్యనారాయణ, నల్లపు శ్రీనివాస్, బొమ్మ సైజులు,గూడెపు నాగరాజు మాజీ వార్డ్ నెంబర్ సింగం అంజయ్య బోజెడ్ల సత్యనారాయణ, %ూాని% జాకీర్, కురుమ లింగస్వామి జానీ సురేషు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# ద్రవ్యోల్బణం, బలహీన రూపాయే అంశాలు

కరోనా తర్వాత ప్రపంచమంతా ఎదుర్కుంటున్న అత్యంత ప్రధాన సమస్య ద్రవ్యోల్బణం. భారతదేశం ఆర్థికంగా ముందడుగు వేస్తుందని చెబుతున్నప్పటికీ.. దేశంలో ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాల్సి అవసరం చాలా ఉంది. ఎందుకంటో, 2024 అక్టోబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 14-నెలల గరిష్ఠ స్థాయి 6.21%కి చేరుకుంది. ఆహార ద్రవ్యోల్బణం 15-నెలల గరిష్ఠ స్థాయి 10.87%కి చేరుకుంది. 2023లో, గృహస్తుల ద్వారా వచ్చే పొదుపులు 50 ఏళ్ల కనిష్టానికి పడిపోయాయి. నగరాల్లో నివశిస్తున్న సగానికి పైగా జనం అప్పులతోనే జీవితాన్ని గడుపుతున్నారుపేదరికం తగ్గిందని చెబుతున్నప్పటికీ.. అప్పుల భారం సామాన్యుణ్ని ఊపిరి తీసుకోనివ్వడం లేదు. ఇలాంటి నేపథ్యంలో.. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాల్సి ఉంది. అది ఎంత త్వరగా జరిగితే.. దేశంతో పాటు రాష్ట్రాలు కూడా బాగుపడే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలోనే.. ఉఆఖ వృద్ధి చెందేలా చేయాలి. 2024 డిసెంబర్‌లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉఆఖ వృద్ధి అంచనాలను 7.2% నుండి 6.6%కి తగ్గించింది. రెపో రేటును వరుసగా పదకొండు పర్యాయాలు తగ్గించలేదు. ప్రపంచంలోనే మూడో అత్యంత పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలంటే ఈ టార్గెట్ సరిపోదన్నది ప్రధానికి తెలియని విషయం కాదు.దేశ ఆర్థిక పరిస్థితి మెరుగుపడటానికి విదేశీ పెట్టుబడులను ఆకర్షించండం ప్రధాన సవాలుగా ఉంది. అయితే 2022-23, 2023-24 మధ్య 13 వేల కోట్ల రూపాయల విలువైన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు తగ్గాయని లెక్కలు చెబుతున్నాయి. మరోవైపు, ఎలన్ మస్క్ లాంటి కుబేరుడు భారత్‌లో పెట్టుబడి పెడతామని చెప్పి, తర్వాత తత్సారం చేయడం ప్రారంభించారు. భారత్ పర్యటనను రద్దు చేసుకోని, చైనా వైపు చూపు తిప్పారు. ఇంకోవైపు, అదానీ, అంబానీల ఆస్తి గ్రాఫ్ కూడా ఇటీవల తగ్గు మొహం పట్టింది.భారత ప్రధాని మోదీ తీరిక లేకుండా విదేశీ పర్యటనలు చేస్తున్నప్పటికీ.. అనుకున్నంతగా విదేశీ పెట్టుబడులను భారత్ ఆకర్షించలేకపోతోంది. అమెరికాలో అధికార పీఠం ఎక్కబోతున్న డొనాల్డ్ ట్రంప్ చూస్తే.. టారిఫ్‌లతో అటాక్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మోడీ బాధ్యత మరింత పెరిగింది. అంతర్జాతీయంగా భారత ఆర్థిక వ్యవస్థకు మేలు జరగాలంటే.. రూపాయిని కూడా బలోపేతం చేయాల్సి ఉంది. 2024 డిసెంబర్‌లో.. రూపాయి మూడవ వరుస సెషన్‌లో బలహీనంగా మారింది. యూఎస్ డాలర్‌తో పోలిస్తే 85.27 వద్ద ఆల్ టైమ్ కనిష్ట స్థాయి వద్ద స్థిరపడింది. ఈ నేపథ్యంలో.. మోదీ ముందున్న పెద్ద సవాలు రూపాయిని బలోపేతం చేయడమే!ఇక, దేశంలో పేదరికం తగ్గుతుందని నివేదికలు వస్తున్నప్పటికీ.. నిరుద్యోగం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. అందుకే, మోదీ ప్రభుత్వం అర్జెంట్‌గా ఉపాధి కల్పనపై దృష్టి పెట్టాల్సి ఉంది. గత రెండేళ్లుగా 10% వద్దే చతికిలపడిన యువత నిరుద్యోగం రేటును ఈ ఏడాది అయినా మెరుగుపర్చాల్సి ఉంది. ఎకనామిక్ సర్వే ప్రకారం, దేశంలోని మొత్తం యువతలో సగం మంది కళాశాల నుండి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తర్వాత కూడా ఉద్యోగాలు దొరక్క ఇబ్బంది పడుతున్నారు. పోస్ట్‌మ్యాన్ ఉద్యోగాలకు కూడా పోస్ట్ గ్రాడ్యుయేట్, పీహెచ్‌డీ హోల్డర్లు దరకాస్తు చేసుకుంటున్న పరిస్థితి ఉంది. ఒక విధంగా, దేశంలో చాలా మంది చదువుకు సంబంధించిన ఉద్యోగాలు చేయలేకపోతున్నారు.

స్వయం ఉపాధిని ఆశ్రయిద్దామనుకున్నా.. కార్పొరేట్ సంస్థలు వచ్చి చిన్నపాటి వ్యాపారాలను కూడా నిర్వీర్యం చేస్తున్న పరిస్థితి ఉంది. ఈ సమస్యను అధిగమించాలంటే.. ప్రభుత్వం సామాన్యులకు మేలు చేసే విధంగా విధివిధానాలను రూపొందించాల్సి ఉంది. గత నాలుగేళ్లలో పారిశ్రామిక రంగానికి రూ.5.65 లక్షల కోట్లు రుణమాఫీ చేశారు. దేశంలోని అతిపెద్ద ఉపాధి సంస్థ వ్యవసాయం, షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్‌ల నుండి అన్ని రంగాల్లో రుణాల రద్దు విషయంలో అతి తక్కువ శ్రద్ధ కనబరుస్తున్నారు. కాబట్టి, ఈ సంవత్సరమైనా కేంద్రం ఉద్యోగ కల్పన నుండి స్వయం ఉపాధిలో సామాన్యుడికి సహకరించాల్సి ఉంది.ఈ ఏడాది, ఏటా 17 లక్షల మంది భారతీయులకు ఆహార కొరత మోదీ ప్రభుత్వం ముందున్న అత్యంత ముఖ్యమైన సవాలు అందరికీ ఆహారాన్ని అందించండం. ఏటా 17 లక్షల మంది భారతీయులు తగినంత ఆహారం తీసుకోకపోవడం వల్ల వచ్చే వ్యాధులతో మరణిస్తున్నట్లు నివేదికలు ఉన్నాయి. 2013 నుండి భారతదేశం ఉఆఖలో 50% పెరిగినప్పటికీ.. ప్రపంచంలోని పోషకాహార లోపం ఉన్న పిల్లలలో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ మంది భారతదేశంలో నివసిస్తున్నారు. వీరిలో మూడేళ్లలోపు పిల్లల్లో సగం మంది తక్కువ బరువుతో ఉన్నారు.భారతదేశంలో పోషకాహార లోపానికి ప్రధాన కారణాలలో ఆర్థిక అసమానత ఒకటి. జనాభాలోని కొన్ని ప్రాంతాల్లో తక్కువ ఆర్థిక స్థితి కారణంగా, వారి ఆహారంలో తరచుగా నాణ్యత లోపం, పరిమాణంలోనూ తక్కువ ఉంటోంది. ఇలా పోషకాహార లోపం ఉన్న స్త్రీలకు ఆరోగ్యవంతమైన పిల్లలు పుట్టే అవకాశం తక్కువ. అధిక పోషకాహారం తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది. భారతదేశంలో జాతీయ స్థూలకాయం రేట్లు 2010లో స్త్రీలకు 14%, పురుషులకు 18%గా ఉంది. కొన్ని పట్టణ ప్రాంతాలలో 40% కంటే ఎక్కువగా ఉంది. ఊబకాయం వల్ల హృదయ సంబంధ వ్యాధులు, మధుమేహం, క్యాన్సర్లు, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు వంటి అనేక నాన్-కమ్యూనికేబుల్ వ్యాధులకు కారణమవుతుంది.మరోవైపు, పోషకాహార లోపం ఉన్న వ్యక్తులతో.. సమాజానికి దీర్ఘకాలిక నష్టం ఉంది. మంచి ఆహారం తీసుకునే వారితో పోలిస్తే, పోషకాహార లోపం ఉన్న వ్యక్తులు న్యుమోనియా, క్షయ వంటి అంటు వ్యాధులకు లోనవుతారు. ఇది అధిక మరణాల రేటుకు దారితీస్తుంది. అంతేకాకుండా, పోషకాహార లోపం ఉన్న వ్యక్తులు పనిలో తక్కువ ఉత్పాదకతను కలిగి ఉంటారు. తక్కువ ఉత్పాదకత వారికి తక్కువ వేతనాన్ని అందించడమే కాకుండా వారిని పోషకాహార లోపం అనే విష వలయంలోకి నెడుతుంది.అందరికీ సమాన వేతనాలు ఉండేలా చూసుకోవడం వల్ల అందరూ మంచి ఆహారాన్ని పొందడానికి అవకాశం ఉంటుంది. గత దశాబ్దంలో వాస్తవ వేతనాల వార్షిక వృద్ధి రేటు అఖిల భారత స్థాయిలో సున్నాకి దగ్గరగా ఉంది. గత ఐదు సంవత్సరాలుగా గ్రామీణ వాస్తవ వేతనాలు 0.4% తగ్గాయి. అలాగే, వ్యవసాయ వేతనాలు 0.2% వద్ద నిలిచిపోయాయి. ఐదుగురిలో నలుగురు వ్యక్తులు 2021 నాటికి రూ.515 కంటే తక్కువ సంపాదిస్తున్నారు. అయితే, సామాజిక-ఆర్థిక సంక్షేమంలో మెరుగుదల ఉంటే.. పిల్లల పోషకాహారం కూడా మెరుగుపడుతుందని ఆరోగ్య నిపుణులు కూడా భావిస్తున్నారు. కాబట్టి, దేశంలో ప్రజల ఆరోగ్యంతో పాటు దేశ ఆర్థిక స్థితి మెరుగుపడాలన్నా మోడీ ప్రభుత్వం ఈ సవాళ్లను పరిష్కారించే దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉంది.ఇక, దేశంలో అట్టడుగున ఉన్నవారికి గౌరవం కల్పించాలనే డిమాండ్ కూడా ఉంది. ఇందులో భాగంగా.. ముఖ్యంగా, మాన్యువల్ స్కావెంజింగ్ నిషేధాన్ని సరిగ్గా అమలు చేయాల్సి ఉంది. మాన్యువల్ స్కావెంజింగ్ 2013లో నిషేధించబడినప్పటికీ.. 2018-2020 మధ్య, మురుగు కాలువలు, సెప్టిక్ ట్యాంక్‌లను శుభ్రం చేయడం వల్ల 443 మంది మరణించారు. ఇక, మోడీ పాలనలో నిజానిజాలను బయటకు తీసుకొచ్చే జర్నలిస్టుల మీద దాడులు మరింత పెరిగాయన్నది స్పష్టంగా లెక్కలు చెబుతున్న వాస్తవాలు.2019 నుండి.. 100 బిల్లులు, రెండు గంటలలోపే ఆమోదించబడ్డాయి. 17వ లోక్‌సభలో, పార్లమెంటులో ప్రవేశపెట్టిన 10 బిల్లుల్లో 9 బిల్లులపై ఎవర్నీ సంప్రదించలేదు.. ఒక వేళ ఏదైనా చర్చ సాగినా అది అసంపూర్తిగానే మిగిలింది. ఇలా, ఏకపక్షంగా బిల్లులు ఆమోదించిన ఘనత మోడీకి దక్కిందని విపక్షాలతో పాటు ప్రజా సంఘాలు కూడా దుమ్మెత్తి పోశాయి. అయినా, పరిస్థితుల్లో మార్పు రాలేదు. ఈ ఏడాది జరిగే లోక్ సభ సమావేశాల్లో అయినా సక్రమంగా జరుగుతుందోమో చూడాలి.ఇక, సురక్షితమైన ప్రజా మౌలిక సదుపాయాలపై కూడా విమర్శలు లేకపోలేదు. 2017-2022 మధ్య 244 రైలు ప్రమాదాలు జరిగాయి. మోర్బిలో వేలాడే వంతెన కూలిపోవడంతో 135 మంది మరణించారు. ఉత్తరకాశీ టన్నెల్‌లోకి ప్రవేశించిన తర్వాత 41 మంది కార్మికులు 17 రోజుల పాటు చిక్కుకుపోయారు. దీనికి తోడు.. దేశంలో సురక్షితమైన ఇంటర్నెట్ లోపం కారణంగా.. 2024 మొదటి తొమ్మిది నెలల్లో "డిజిటల్ అరెస్టులకు" సంబంధించిన మోసాలు రూ.1616 కోట్ల విలువైన నష్టాలను చూశాయి.ఏడాది క్రితం చట్టం ఆమోదించబడినప్పటికీ డిజిటల్ డేటా రక్షణ నియమాలు నోటిఫై చేయలేదు. ఇవన్నీ మోదీ ప్రభుత్వంపై కేవలం విమర్శలు మాత్రమే కాదు. ఇది మోదీ ప్రభుత్వం ఎదుర్కుంటున్న సవాళ్లు కూడా. మూడో టర్మ్‌లో ఆరు మాసాలు దాటిపోయిన కేంద్ర ఎన్డీయే ప్రభుత్వం, వీటన్నింటిపై ఇప్పుడు ధ్యాస పెట్టాల్సి ఉంది. మరి, ఈ కొత్త సంవత్సరంలో మోదీ ఈ సమస్యలను పరిష్కరిస్తారో లేదో చూడాలి.

# ఇంట్లో మొక్కలు పెంచితే.. బోలెడన్ని ప్రయోజనాలు

## గాలిని శుభ్రం చేసే శక్తి మొక్కలకు ఉంది

## వీటి నుంచి అదే పనిగా స్వచ్ఛమైన ఆక్సిజన్ విడుదల

## ఒత్తిడి, ఆందోళన నుంచి ఉపశమనం

## ఇంటి మొక్కలతో నాణ్యమైన నిద్ర, ఆరోగ్యం

కొందరు ఇంట్లో కొంచెం ఖాళీ స్థలం ఉన్నా దాన్ని మొక్కలతో నింపేస్తారు. పూల కుండీల్లో తమకు నచ్చిన మొక్కలను పెంచుకుంటూ, ప్రాణంగా చూసుకుంటారు. మొక్కలపై, పర్యావరణంపై ప్రేమతోనే అనుకోకండి. మొక్కలను పెంచడం వల్ల అదనంగా మనకూ ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఈ మధ్య సోషల్ మీడియాలో ఒక అంశం తెగ ట్రెండింగ్ అయింది. కూలర్ లో నీళ్లు పోస్తున్న ఫొటోను పెట్టి.. 'మొక్కలకు నీళ్లు పోస్తే ఈ అవస్థ తప్పేదిగా' అంటూ క్యాప్షన్ పెట్టారు. ఇది చాలా మందిని ఆలోచింపచేసింది. ఇందులో నిజంగా ఎంతో అర్థం ఉండడంతో తెగ షేర్ కూడా అయింది. అవును నిజమే, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటికి నీళ్లు పోసి, అవి చెట్లుగా మారితే బతికి ఉన్నంత కాలం అవి మనకు నీడను ఇవ్వడమే కాదు. ఎంతో కాలుష్యాన్ని తగ్గిస్తాయి. వేడి నుంచి ఉపశమనాన్ని, పర్యావరణ కాలుష్యం నుంచి రక్షణనిచ్చే చెట్లకు ప్రాధాన్యం ఇవ్వడం చాలా అవసరం.



**వాయు నాణ్యత**

ఇంట్లో ఎయిర్ ప్యూరిఫయర్ అవసరం నేడు ఎంతో ఉంది. దీనికి కారణం వాయు, పారిశ్రామిక కాలుష్యం అధికం కావడమే. ఇంట్లో ఒక ప్యూరిఫయర్ ఉంటే ఎంత మేలు చేస్తుందో తెలియదు కానీ, ఒక్క చెట్టు ఉంటే అంతకంటే ఎక్కువ మేలు చేస్తుందని చెప్పొచ్చు. మొక్కలు సహజంగానే గాలిని ఫిల్టర్ చేసే సాధనాలు. గాల్లోంచి హాని కారకాలను తొలగిస్తాయి. ఇంట్లోని కుండీల్లో పెంచుకునే స్పైడర్ ప్లాంట్స్, పీస్ లిల్లీస్ తదితర మొక్కలు హానికారక టాక్సిన్లను తొలగిస్తాయి. ఇంట్లో గాలి నాణ్యతను పెంచుతాయి.

**ఒత్తిడి, ఆందోళన నుంచి ఉపశమనం**

ఇంట్లో మొక్కలతో మరో ప్రయోజనం మనలో ఒత్తిడి తగ్గుతుంది.

ఆందోళన కూడా ఉపశమిస్తుంది. ఎందుకంటే మొక్కల నుంచి స్వచ్ఛమైన ఆక్సిజన్ విడుదల అవుతుంది. అది మనసుకు ఉల్లాసాన్నిస్తుంది. మొక్కలు చుట్టూ ఉంటే మరింత సమర్థవంతంగా పనిచేస్తారని, జ్ఞాపకశక్తికి చురుగ్గా మారుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. మెదడుపై మొక్కలు చూపించే సానుకుల ఫలితాలే దీనికి కారణం.

**వ్యాధి నిరోధక శక్తి**

ఇంట్లో పెంచుకునే మొక్కలతో వ్యాధి నిరోధక శక్తి బలపడుతుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. మొక్కలు ఫైటోసైడ్స్ ను విడుదల చేస్తాయి. బ్యాక్టీరియా, వైరస్ పై పోరాడడంలో సాయపడే సహజ రసాయనం ఫైటోసైడ్స్.

**నాణ్యమైన నిద్ర**

మొక్కలు మన నిద్ర నాణ్యతను కూడా పెంచుతాయి. ఎందుకంటే మొక్కల నుంచి మనకు చక్కని ఆక్సిజన్ అందడం వల్ల నిద్ర నాణ్యత మెరుగు పడుతుంది. ఒత్తిళ్లు కూడా తగ్గుతాయి. కనుక మంచి నిద్ర సాధ్యపడుతుంది.

# రోజువారీ ఇవి అందేలా చూసుకుంటే.. జుట్టు రాలడాన్ని నివారించవచ్చు!

**శిరోజాలకు పోషకాల అవసరం ఎంతో**

**బయోటిన్, విటమిన్ ఈ, సీ, ఏ అందేలా చూసుకోవాలి**

**ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ తోనూ ప్రయోజనం**



శిరోజాలు రాలిపోవడం వెనుక ఎన్నో కారణాలు ఉంటాయి. పోషకాలు లోపించొచ్చు. లేదంటే ఒత్తిడి, ఆందోళన కారణం కావచ్చు. హార్మోన్లలో మార్పులతోనూ శిరోజాలు రాలిపోయే సమస్య ఎదురవుతుంది. అయితే కారణాన్ని గుర్తిస్తే ఈ సమస్యను సులభంగానే నయం చేసుకోవచ్చు. నివారించలేని సమస్య ఇది కానే కాదు. ముఖ్యంగా శిరోజాలకు బలాన్నిచ్చే ముఖ్యమైన పోషకాలు కొన్ని ఉన్నాయి. వీటిని రోజువారీ ఆహారం రూపంలో అందేలా చూసుకోవాలి.

**బయోటిన్**

ఇది బీ 7 విటమిన్. ఇది లోపించడం వల్ల శిరోజాలకు బలం తగ్గుతుంది. బయోటిన్ లోపించినప్పుడు జుట్టు కుదుళ్లకు సరిపడా ఆక్సిజన్ సరఫరా కాదు. దీంతో జుట్టు కుదుళ్లు బలహీనపడతాయి. దాంతో జుట్టు రాలుతుంది. 18 ఏళ్లు నిండిన వారు ప్రతి రోజూ 30 ఎంసీజీ నుంచి 100 ఎంసీజీ వరకు బయోటిన్ అందేలా చూసుకోవాలి. బయోటిన్ కొంచెం ఎక్కువైనా మూత్రం ద్వారా విసర్జితం అవుతుంది.

**విటమిన్ ఏ**

సాధారణంగా విటమిన్ ఏ అంటే కంటి ఆరోగ్యానికే అనుకుంటుంటాం. కానీ, ఇది శిరోజాల ఎదుగుదలకూ ముఖ్యమే. విటమిన్ ఏ ఎక్కువైనా ప్రమాదమే. అందుకని రోజులో 900 ఎంసీజీ పరిమాణం మించకుండా విటమిమన్ ఏ తీసుకోవచ్చు. ఎక్కువ తీసుకుంటే అదనపు మొత్తాన్ని మన శరీరం మూత్రం ద్వారా బయటకు పంపలేదు. శరీరంలోనే నిల్వ చేసుకుంటుంది. కనుక మోతాదు మించకూడదు.

**ఐరన్**

మన శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్ ను ఎర్ర రక్త కణాలు చేరవేస్తాయి. అప్పుడు జీవక్రియలు సాఫీగా నడుస్తాయి. కనుక ప్రతి ఒక్కరూ ఐరన్ లోపం లేకుండా చూసుకోవాలి. ఐరన్ లోపిస్తే జుట్టు కూడా రాలిపోతుంది. రోజులో పెద్దవారు గరిష్టంగా 45 ఎంజీ మించకుండా ఐరన్ అందేలా చూసుకోవాలి.

**ఒమెగా 3**

ఇవి మంచి కొవ్వులు. జుట్టు ఎదిగేందుకు సైతం ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉపయోగపడుతాయి. జుట్టు రాలిపోతున్న వారికి ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్, 6 యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లను ఇచ్చి చూసినప్పుడు మంచి ఫలితాలు కనిపించాయి.

**విటమిన్ డీ**

విటమిన్ డీ లోపం అలోపీసియాకు దారితీస్తుంది. అంటే మహిళల్లో బట్టతలను ఇలా చెబుతారు. వెంట్రుకలకు సంబంధించి కొత్త ఫాలికల్స్ ఏర్పడడంలో విటమిన్ డీ ప్రభావం ఉంటుందని ఓ అధ్యయనంలో వెల్లడైంది. పెద్దలు రోజువారీ 600 ఐయూల మేరకు విటమిన్ డీ అందేలా చూసుకోవాలి.

**విటమిన్ ఈ**

విటమిన్ ఈ కూడా జుట్టు ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరం. ఇది లోపించినా జుట్టు రాలిపోవచ్చని పలు అధ్యయనాలు వెల్లడించాయి. రోజువారీగా 3-4 ఎంజీ మేర తీసుకోవచ్చు.

**విటమిన్ సీ**

వ్యాధి నిరోధక శక్తిని విటమిన్ సీ పెంచుతుంది. చర్మం, శిరోజాల ఆరోగ్యానికి కారణమయ్యే కొల్లాజెన్ ను పెంచుతుంది. రోజులో 50-75 ఎంజీ మధ్య విటమిన్ సీని ఆహారం ద్వారా అందేలా చూసుకోవాలి. పోషకాల లోపం లేకుండా జాగ్రత్త పడిన తర్వాత కూడా జుట్టు రాలే సమస్య తగ్గకపోతే.. అప్పుడు వైద్యుల సలహా అవసరపడుతుంది.

# సూపర్ స్టార్లు స్కూల్ కాలేజ్ డ్రాపవుట్లు



పవన్ కల్యాణ్ - ఇంటర్మీడియట్ ఫెయిల్ .. సల్మాన్ ఖాన్ - జూనియర్ కాలేజ్ డ్రాపవుట్ ..అమీర్ ఖాన్ -12 తర్వాత థియేటర్ గ్రూప్ లో చేరాడు ..రణబీర్ -టెంథ్ తర్వాత డ్రాప్ .. అక్షయ్ కుమార్ - జూనియర్ కాలేజ్ డ్రాపవుట్.. ప్రియాంక చోప్రా- కాలేజ్ డ్రాపవుట్ ..ఆలియాభట్ - హైస్కూల్ డ్రాపవుట్.. ఇదే జాబితా లో దీపిక పదుకొనే ..కత్రిన లాంటి తారలు ఉన్నారు. దీపికా పదుకొనే కాలేజీ డ్రాపౌట్.. అక్షయ్ కుమార్ కాలేజీ ని విడిచిపెట్టి చెఫ్ గా మారి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్నారు. ఆలియా భట్ తన చదువు ను మధ్యలోనే వదిలేసి సినిమాల్లో కెరీర్ ని సంపాదించుకుంది.

తమదైన అద్భుతమైన ఆన్-స్క్రీన్ పెర్ఫార్మెన్స్ తో అసాధారణ ఫాలోవర్స్ ని సంపాదించుకున్నారు ఈ స్టార్లంతా. ఈ తారలు ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ను ఆస్వాధిస్తున్నారు. వారి విలాసవంతమైన జీవనశైలి కూడా అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఒక్కో సినిమా కి కోట్లలో పారితోషికాలు అందుకుంటున్న సెలబ్రిటీల లో చాలామంది కాలేజీ గ్రాడ్యుయేట్లు కూడా కాదనేది ఎందరికి తెలుసు?

కాలేజీ గ్రాడ్యుయేట్లు కాని సెలబ్రిటీల గురించి తెలుసుకునే కొద్దీ ఆసక్తికర విషయాలివి.

**1. అమీర్ ఖాన్**

బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ నర్సీ మోంజీ కాలేజీ లో 12వ తరగతి పూర్తి చేసి ఆపై చదువు మానేశాడు. అతను ఒక థియేటర్ కంపెనీ లో చేరాడు. పూర్తి సమయం నటించడం ప్రారంభించాడు. ఇంతింతై వటుడింతై అన్న చందంగా బాలీవుడ్ లో అమీర్ ఖాన్ ప్రస్థానం గురించి తెలిసిందే.

**2. అలియా భట్**

హార్ట్ ఆఫ్ స్టోన్ చిత్రం తో హాలీవుడ్ లో అడుగుపెట్టేస్తున్న ఆలియా భట్ ఇప్పటికే బాలీవుడ్ ని ఏల్తోంది. భారతదేశవ్యాప్తం గా భారీ ఫాలోయింగ్ ఉన్న మేటి నటి ఆలియా. తాను ఎప్పుడూ చిత్ర పరిశ్రమ లో భాగం కావాల ని కోరుకుందిట. జమ్నాబాయి నర్సీ స్కూల్ లో ఆలియా చదువుకుంది. అయితే సినిమాల్లో కెరీర్ కోసం తన చదువును మధ్యలోనే వదిలేసింది. ఆలియా 12వ తరగతి పరీక్షలు అయినా రాయలేదు.

**3. సల్మాన్ ఖాన్**

బి-టౌన్ భాయిజాన్ కాలేజీ డ్రాపౌట్. అతను గ్వాలియర్ లోని సింధియా స్కూల్ .. ముంబై లోని సెయింట్ స్టానిస్లాస్ హై స్కూల్ లో పాఠశాల విద్యను అభ్యసించాడు. ముంబై లోని సెయింట్ జేవియర్స్ కాలేజీ లో చదువు మానేసిన తర్వాత సల్మాన్ అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేసాడు. ఆ తర్వాత హీరో గా అంచెలంచెలుగా ఎదిగి స్టార్ హీరో గా భాయిజాన్ గా ప్రేక్షకాభిమానుల గుండెల్లో నిలిచాడు.

**4. దీపికా పదుకొనే**

దీపిక పదుకొనే క్రీడాకారిణి.. నటి. తన స్వగ్రామం లోని మౌంట్ కార్మెల్ హైస్కూల్ లో చదువుకుంది. ఆ తర్వాత ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్శిటీ (ఇగ్నో)లో సోషియాలజీ లో బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ లో చేరింది. అయితే తన మోడలింగ్ కెరీర్ పై దృష్టి పెట్టడానికి దానిని మధ్యలోనే వదిలేసింది.

**5. అక్షయ్ కుమార్**

ముంబై లోని డాన్ బాస్కో హైస్కూల్ లో చదివిన తర్వాత బాలీవుడ్ ఖిలాడీ అక్షయ్ గురునానక్ ఖాల్సా కాలేజీ లో చేరాడు. అయితే అతడు చెఫ్ గా వృత్తిని కొనసాగించాలని.. మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని విద్యాభ్యాసం నుంచి తప్పుకున్నాడు.

**6. ప్రియాంక చోప్రా**

ప్రియాంక క్రిమినల్ సైకాలజిస్ట్ కావాలనుకుంది. పాఠశాల విద్య పూర్తి చేసిన తర్వాత పీసీ ముంబై లోని జై హింద్ కాలేజీకి వెళ్లింది. కానీ ఆమె తన మోడలింగ్ వృత్తిని కొనసాగించడానికి స్టడీస్ ని మధ్యలోనే వదిలివేసింది.

**7. రణబీర్ కపూర్**

%=ఖ% గా సుపరిచితుడైన రణబీర్ 10వ తరగతి స్కోర్ గురించి ఊహించగలరా? అతడి పర్సంటేజీ 54 శాతం.. అంటే యావరేజ్ స్టూడెంట్ అన్నమాట. అయితే ఆ తర్వాత చదువులు కొనసాగించలేదు. రణబీర్ తన తల్లిదండ్రుల వద్దకు వెళ్లి చదువును కొనసాగించడం ఇష్టం లేదని ఉన్నత పాఠశాల కు వెళ్లనని తెలియజేసాడు. అయితే ఆర్కేకి ఫిల్మ్ మేకింగ్ లో డిప్లొమా ఉంది.

**8. కత్రిన కైఫ్**

చిన్నతనం లో కత్రినా కైఫ్ చాలా తరచుగా ఒక దేశం నుండి మరొక దేశానికి ప్రయాణించింది. ఎందుకంటే ఆమె తల్లి తన జీవితాన్ని సామాజిక కారణాల కోసం అంకితం చేసింది. తత్ఫలితంగా కత్రినకు పాఠశాల విద్యను కొనసాగించడం కష్టంగా మారింది. ఎక్కువగా ఇంట్లోనే చదువుకుంది. దానికి తోడు ఆమెకు మోడలింగ్ ఆఫర్లు రావడం మొదలయ్యాయి. కాబట్టి త్వరగా పాఠశాల ను విడిచిపెట్టి పద్నాలుగేళ్ల వయసులో మోడల్ గా తన వృత్తిని కొనసాగించాలని నిర్ణయించుకుంది.

## ఎత్నిక్ వేర్‌లో నిక్కీ తంబోలి అద్భుతమైన ఫోటోషూట్



## నారింజ రంగులో సందీప ధర్ మచ్చలేని లుక్స్



## టాప్ 10 లిస్ట్.. గేమ్ చేంజర్ థియేటర్ కౌంట్ ఎంత?

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా శంకర్ కాంబినేషన్‌లో రూపొందిన భారీ పాన్ ఇండియా చిత్రం 'గేమ్ చేంజర్' సంక్రాంతి బరిలో సందడి చేయబోతోన్న విషయం తెలిసిందే. ఈ సినిమా టీజర్, ట్రైలర్ విడుదల తర్వాత ప్రేక్షకులలో మరింత ఉత్సాహాన్ని నింపింది. ప్రపంచవ్యాప్తంగా 6600 పైగా థియేటర్లలో ఈ చిత్రం విడుదలవుతుండటంతో టాలీవుడ్ తరఫున హైయెస్ట్ థియేటర్ కౌంట్ సాధించిన చిత్రాల జాబితాలో స్థానం సంపాదించింది.

ఈ రేంజ్ రీచ్ కావడం సినిమాపై ప్రేక్షకుల అంచనాలను మరింత పెంచింది. గత ఏడాది పుష్ప 2 పది వేల థియేటర్స్ లో విడుదలై టాప్ లో కొనసాగుతోంది. ఇక 'గేమ్ చేంజర్' కూడా సంక్రాంతి రేసులో మరింత ఆకర్షణీయంగా నిలుస్తోంది. నిర్మాత దిల్ రాజు భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. శంకర్ దర్శకత్వ ప్రతిభతో సినిమా విజువల్ ట్రీట్‌గా మారబోతుందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు.



'గేమ్ చేంజర్' థియేటర్ల కౌంట్ విషయంలో కొత్త రికార్డులు నమోదు చేయనుంది. టాలీవుడ్‌లో ఇప్పటికే పుష్ప-2, ఆర్ఆర్ఆర్ వంటి సినిమాలు ఈ లెక్కల్లో సత్తా చూపాయి. వాటితో పోలిస్తే 'గేమ్ చేంజర్' థియేటర్ కౌంట్ హిందీలో కాస్త తక్కువే. ఇక చరణ్ సినిమా మరోసారి పాన్ ఇండియా సినిమాగా ప్రేక్షకుల హృదయాలను గెలుచుకునే ప్రయత్నంలో ఉంది. హైయెస్ట్ థియేటర్ కౌంట్ సాధించడం పక్కా విజయం వైపు తీసుకెళ్తుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.

ఇప్పటివరకు టాలీవుడ్ నుండి హైయెస్ట్ థియేటర్ కౌంట్ సాధించిన సినిమాలలో ప్రభాస్ సినిమాలే ఎక్కువగా ఉన్నాయి. బాహుబలి నుంచి ప్రభాస్ సినిమాలు 6 వేలకు తక్కువ ఉండడం లేదు. ఇక పుష్ప 2తో బన్నీ %===% రికార్డులను బ్రేక్ చేసి టాప్ లో కొనసాగుతున్నాడు. దేవర 6వ స్థానంలో ఉండగా గేమ్ చేంజర్ ఆ లిస్టులో 9వ స్థానంలో నిలవడం గమనార్హం.

**టాలీవుడ్ హైయెస్ట్ థియేటర్ కౌంట్ మూవీస్**

1. పుష్ప 2 - 10,410
2. ఆర్ఆర్ఆర్ - 10,200
3. బాహుబలి 2 - 8500-9000
4. కల్కి 2898 ఎడి - 8400-8500
5. సాహో - 7978
6. దేవర పార్ట్ 1 - 7100-7250
7. రాధే శ్యామ్ - 7010
8. ఆదిపురుష్ - 7000
9. గేమ్ చేంజర్ - 6550
10. సలార్ పార్ట్ 1 - 620